# అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి



సిఎం రేవంత్ రెడ్డికి
పరిపాలన చేత కావడం లేదు
మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
కాళేశ్వరం జలాలతో
తెలంగాణ తల్లి
విగ్రహానికి జలాభిషేకం

2 లో..




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 2, సెప్టెంబర్ 2025 16 పేజీలు





2 లో..

## తీరు మార్చుకోలేని సర్కార్.. రైతులకు శాపంగా మారింది..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: చేప తలా బున నీళ్లు పెట్టుకుని.. దూపకు ఏడ్చినట్లు తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు యూరియ ఉత్పత్తి చేసి రైతాంగానికి సరఫరా చేసే రామగుండం ఎరువుల కర్మాగారం ఉండగా, పట్టింపులేని పాలక ప్రభుత్వాలు కర్మాగారంలో ఉత్పత్తిలో జరిగిన లోపాన్ని సరిచేయలేక యూరియ ఉత్పత్తి నిలిచిపోవడం బయటి రాష్ట్రాల నుండి యూరియ కోసం ఎదురుచూడడం పాలక ప్రభుత్వాల పట్టింపులేనితనమా..? లేక రైతంగాన్ని మభ్యపెట్టడమా..? ప్రభుత్వాలే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. యూరియ కోసం రాష్ట్రంలో 45 రోజులుగా రైతాంగం పడరాని పాట్లు పడుతూ, ఒక్క బస్తా యూరియా కోసం రాత్రి 4గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఆడ, మగ అనే తేడా లేకుండా రైతులు క్యూలైన్‌లలో పడిగాపులు కాస్తే, మరో పక్క చెప్పుల వరుసలు పెడుతూ, మరోపక్క పట్టాదారు పాస్‌బుక్‌లు పెట్టిన అధికార యంత్రాంగానికి ఇసమంతైన రైతులపై కనికరం కల్గడం లేదు.

## సింగరేణి డెరెక్టర్ ఈఅండ్ఎంగా మోకాళ్ల తిరుమలరావు బాధ్యతల స్వీకరణ



గోదావరిఖని, ప్రభాతవార్త. సింగరేణి డెరెక్టర్ ఈఅండ్ ఎంగా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

5వ పేజీలో...

## వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహణ: కలెక్టర్

2లో



- మోగుతున్న డెంగ్యూ,టైఫాయిడ్ డేంజర్ బెల్స్
- వైద్యుల దృష్టికి వెళ్ళని డెంగ్యూ కేసులు
- పల్లెల్లో డెంగ్యూ కేసులు లేవంటున్న వైద్యులు
- రికార్డులకు అందని జ్వరం కేసులు ఎన్నెన్నో
- ప్రభుత్వానికి రిపోర్ట్ అవటం లేదా..?
- రికార్డులకు ఎందుకు రావటం లేదు..?

బీర్ పూర్ ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో చాలా గ్రామాలలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మండల వ్యాప్తంగా విష జ్వరాల జోరు ఎక్కువైంది. పల్లెల్లో డెంగ్యూ ,టైఫాయిడ్, డేంజర్ బేల్స్ మోగిస్తున్నాయి. ఇటీవల వారం రోజులపాటు వర్షాలు కురిసిన దరిమిలా దోమలు ఇబ్బడి, ముబ్బడిగా, పెరిగిపోయాయి. దోమల నివారణకు పంచాయతీ అధికారులు కూడా సరైన నిధులు లేక తూతూ మంత్రం గానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఫలితంగా పల్లెల్లో విష జ్వరాలతో మలేరియా డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలతో జనం నానా అవస్థలు పడుతున్నారు. పల్లెల్లో ఏ కుటుంబాన్ని పరిశీలించిన కుటుంబంలో ఎవరో ఒకరు జ్వరంతో బాధపడుతున్న దృశ్యం కనిపిస్తుంది. దీన్నిబట్టి జ్వరాలు ఏ స్థాయిలో విజృంభిస్తున్నాయన్నది తేటతెల్లమవుతుంది.




2 లో..

## విజృంభిస్తున్న విష జ్వరాలు..

# విజృంభిస్తున్న విష జ్వరాలు..

### మోగుతున్న డెంగ్యూ,టైఫాయిడ్ డేంజర్ బెల్స్..
### విష జ్వరాల జోరు..
### వైద్యుల దృష్టికి వెళ్ళని డెంగ్యూ కేసులు..
### పల్లెల్లో డెంగ్యూ కేసులు లేవంటున్న వైద్యులు...
### రికార్డులకు అందని జ్వరం కేసులు ఎన్నెన్నో...
### ప్రైవేట్ హాస్పిటల్ డెంగ్యూ కేసులు
### ప్రభుత్వానికి రిపోర్ట్ అవటం లేదా ...?
### రికార్డులకు ఎందుకు రావటం లేదు..?

**బీర్ పూర్ ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో చాలా గ్రామాలలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మండల వ్యాప్తంగా విష జ్వరాల జోరు ఎక్కువైంది. పల్లెల్లో డెంగ్యూ ,టైఫాయిడ్, డేంజర్ బేల్స్ మోగిస్తున్నాయి. ఇటీవల వారం రోజులపాటు వర్షాలు కురిసిన దరిమిలా దోమలు ఇబ్బడి, ముబ్బడిగా, పెరిగిపోయాయి. దోమల నివారణకు పంచాయతీ అధికారులు కూడా సరైన నిధులు లేక తూతూ మంత్రం గానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఫలితంగా పల్లెల్లో విష జ్వరాలతో మలేరియా డెంగ్యూ , టైఫాయిడ్ జ్వరాలతో జనం నానా అవస్థలు పడుతున్నారు. పల్లెల్లో ఏ కుటుంబాన్ని పరిశీలించిన కుటుంబంలో ఎవరో ఒకరు జ్వరంతో బాధపడుతున్న దృశ్యం కనిపిస్తుంది. దీన్నిబట్టి జ్వరాలు ఏ స్థాయిలో విజృంభిస్తున్నాయన్నది తేటతెల్లమవుతుంది.

### పెరుగుతున్న ఔట్ పేషెంట్ల, డెంగీ కేసులు.

మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో లేకపోవడం వలన ఉమ్మడి మండలమైన సారంగాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లలేక చాలామంది ప్రవేట్ హాస్పిటల్ల ను ఆశ్రయిస్తున్నారు. ప్రవేట్ హాస్పిటల్ కు వెళ్లిన వారిలో చాలామంది లో ప్లేట్లెట్స్ తగ్గడం, డెంగ్యూ పాజిటివ్ కేసులతో అడ్మిట్ అవుతున్నట్టు తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో లేక ప్రవేట్ ఆసుపత్రిని ఆశ్రయించి పేద ప్రజలు జేబులు గుల్ల చేసుకుంటున్నారు వేళల్లో ఫీజులు ప్రైవేట్ హాస్పిటల్ కు చెల్లిస్తున్నారు. గ్రామాలలో జ్వరంతో బాధపడుతున్న వారిని పలకరించగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నట్టు తెలుపుతున్నారు.

### పల్లెల్లో పెరుగుతున్న విష జ్వరాలు..

టైఫాయిడ్ జ్వరంతో మరణించిన మహిళ. మండలంలోని తుంగూరు గ్రామంలో మామిడిపల్లి తిరుమల 40 సంవత్సరాలు గల మహిళ వారం రోజుల క్రితం టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ అకస్మాత్తుగా మరణించింది. జ్వరంతో అవస్థ పడుతూ లోబీపీ కావడంతో బ్లడ్ క్లాట్ అయి చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

### ప్రైవేట్ హాస్పిటల్ లో డెంగ్యూ కేసులు ..

ప్రభుత్వానికి రిపోర్ట్ అవటం లేదా..? రికార్డులకు ఎందుకు ఎక్కటం లేదు..? మండలంలో గ్రామాలలో జ్వరంతో బాధపడుతున్న ప్రజలను పలకరించగా డెంగీ పాజిటివ్ గా నమోదయి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నట్టు రిపోర్టులతో సహా చూపిస్తున్నారు. మండలంలోని ఒక మేజర్ గ్రామంలో దాదాపు ఇప్పటివరకు పెద్ద మొత్తంలో డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనట్టు సమాచారం. ప్రభుత్వ ఆసుపత్రిలో టెస్టులు చేసిన ప్రైవేట్ హాస్పిటల్లో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వారి రికార్డులు ప్రవేట్ హాస్పిటల్ వైద్యులు జిల్లా వైద్యాధికారులకు తెలియజేసి వారి ద్వారా మండల వైద్యులకు తెలియాల్సి ఉంటుంది.

### పల్లెల్లో డెంగ్యూ కేసులు లేవంటున్న వైద్యులు...

పల్లెల్లో పెరుగుతున్న డెంగ్యూ కేసుల గురించి ఉమ్మడి మండల వైద్యులు రాధారెడ్డి, మరియు బీర్పూర్ మండలం సూపర్వైజర్ కిషోర్ నీ పలకరించగా మండల వ్యాప్తంగా డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కావట్లేదని తెలుపుతున్నారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనట్టు వారి దృష్టికి రాలేదని, ప్రవేట్ హాస్పిటల్ లో కూడా డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనట్టు ఎవరు తమకు రిపోర్ట్ చేయలేదని తెలిపారు.

### నమోదవుతున్న డెంగ్యూ కేసులు..!

ప్రభుత్వ వైద్యుల దృష్టికి ఎందుకు రావట్లేదు..? ఒకవైపు మండలంలోని డాక్టర్లు హెల్త్ సూపర్వైజర్లు ఎం ఎల్ హెచ్ పి , ఏఎన్ఎంలు ఎక్కడ కూడా పాజిటివ్ కేసు నమోదు కావడం లేదని తెలుపుతున్నారు కానీ ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళిన వారి కి డెంగ్యూ పాజిటివ్ తో చికిత్స పొందుతున్నారు. చికిత్స తీసుకున్న వారి రిపోర్టులు పరిశీలించగా ఈ విషయం అర్థం అవుతోంది. ప్రవేట్ హాస్పిటల్లో కూడా డెంగ్యూ పాజిటివ్ వస్తే వారి రికార్డును ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది కానీ ప్రైవేట్ హాస్పిటల్ లో పాజిటివ్ కేసులు వైద్యులకు ఎందుకు అందటం లేదు..? రికార్డులకు ఎందుకు ఎక్కటం లేదు.. అసలు ఏం జరుగుతుంది పల్లెల్లో నమోదవుతున్న డెంగ్యూ కేసుల వివరాలు గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారు ఎవరు ఉంచు తున్నారు.? ప్రవేట్ హాస్పిటల్ వైద్యులు ప్రభుత్వానికి డెంగ్యూ వివరాలు తెలియజేయట్లేదా..? డెంగ్యూ కేసులో గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారు. పల్లెల్లో ప్రభుత్వ వైద్యులు ఆశా వర్కర్లు చాలా కష్టపడుతూ పేద ప్రజలకు వైద్యాన్ని చేస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వైద్య సౌకర్యాలు అందిస్తూ సర్వే చేస్తూ కృషి చేస్తున్నరు. వారు టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చిన వారి రిపోర్ట్స్ వారికి తెలుస్తున్నాయి. ప్రవేట్ హాస్పిటల్ వారి డెంగ్యూ కేసులు వారి దృష్టికి రాకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని అనిపిస్తుంది.దీనిపైన జిల్లా వైద్యాధికారులు, మండల వైద్యాధికారులు దృష్టి దాల్చి బీర్ పూర్ మండలంలో పెరుగుతున్న విష జ్వరాల ను అదుపు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి

### సిఎం రేవంత్ రెడ్డికి పరిపాలన చేత కావడం లేదు
### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
### కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లి విగ్రహానికి జలాభిషేకం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ సిఎం రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. తెలంగాణ తొలి సిఎం కెసిఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి, గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్రలు చేస్తున్నారని నిరసనగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప టెంపుల్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి సోమవారం కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసి, అనంతరం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధూకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకిశాల కూలిపోతే, ఎస్ఎల్‌బిసి కూలిపోతే, పోలవరం ప్రాజెక్టు కూలిపోతే రాని కమీషన్... కాళేశ్వరం రెండు ఫిల్లర్లు కుంగితే కమిషనా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నలుమూలలకు నీళ్లు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన కెసిఆర్‌ను బద్నాం చేయాలని దురుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం అని అన్నారు. రకరకాల కారణాలతో ఒక ఫేక్ కమీషనర్‌ను కూడా ఏర్పాటు చేసి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్‌ని ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తోన్నాయని అన్నారు. తెలంగాణ ప్రజల యొక్క జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్టు అని, దీన్ని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నంలో భాగంగానే, కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి పని చేస్తోన్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలపై నుండి ప్రజల దృష్టిని మరల్చడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టును చూపించి కెసిఆర్ బద్నాం చేస్తున్నారన్నారు. రెండు రోజుల శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చ పెడితే ఆ చర్చలో మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ముఖ్యమంత్రి, మంత్రుల దగ్గర సమాధానం లేదని అన్నారు. నిన్నటి శాసన సభ సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రజల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దొంగ నాటకాలు తేటతెల్లం అయిపోయిందని అన్నారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు నిర్మాణం జరిగింది, ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఎన్ని లక్షల ఎకరాలకు, ఎంత మంది రైతులకు ప్రయోజనం జరిగిందనే అనే విషయాలు సభలో వివరించడం జరిగిందని తెలిపారు. ఘోష్ కమిషన్ అనేది సుంకిశాల కూలిపోతే రాదు, ఎస్‌బిఎల్‌సి కూలిపోతే రాదు, పోలవరం ప్రాజెక్టు కూలిపోతే కమిషన్ రాదు, కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇంత పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్ల వద్ద కుంగిపోతే, ఈ ప్రాజెక్టు నిర్మించిన ఎల్‌అండ్‌టి సంస్థనే 200 కోట్లతో రిపేర్ చేసే బాధ్యత తీసుకుంటామని చెప్పిన అనుమతి ఇవ్వకుండా, కావాలనే మభ్యపెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు విఫలం అని, పనికి రాదు అనే కుట్ర ఈ రేవంత్ రెడ్డి సర్కారు కక్ష సాధింపు చర్యలు దిగుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు నిర్మించబోయే బనక చర్ల ప్రాజెక్టుకు గోదావరి జలాలను అప్పచెప్పే ప్రయత్నం ఇదన్నారు. ఇప్పటికే అగ్రిమెంట్‌పై సంతకం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను ఏం మాట్లాడలేదు, ఏం చేయలేదు అబద్ధాలు చెబుతున్నాడని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజల కోసం నిర్మించిన ప్రాజెక్టు అని, మీరు ఎన్ని కుట్రలు చేసినా చివరికి సత్యమే, ధర్మమే గెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్పిఎస్ మాజీ చైర్మన్ చిరిమిల్లా రాకేష్, టౌన్ ప్రెసిడెంట్ ఉప్పు రాజకుమార్, కొయ్యడ సతీష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా
# గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహణ: కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. డిసిపి కరుణాకర్ మాట్లాడు తూ, నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యా స్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 25 00 విగ్రహాలు, మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదా వరి బ్రిడ్జిపై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి క్రేడెవర్లు, మేకానిక్ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి లు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు తప్పని తిప్పలు..

### వర్షంలోనే యూరియ బస్తాల కోసం పడిగాపులు..
### తీరు మార్చుకోలేని సర్కార్..
### రైతులకు శాపంగా మారింది..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** చేప తలాబున నీళ్ల పెట్టుకుని.. దూపకు ఏడ్చినట్లు తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు యూరియ ఉత్పత్తి చేసి రైతాంగానికి సరఫరా చేసే రామగుండం ఎరువుల కర్మాగారం ఉండగా, పట్టింపులేని పాలక ప్రభుత్వాలు కర్మాగారంలో ఉత్పత్తిలో జరిగిన లోపాన్ని సరిచేయలేక యూరియ ఉత్పత్తి నిలిచిపోవడం బయటి రాష్ట్రాల నుండి యూరియ కోసం ఎదురుచూడడం పాలక ప్రభుత్వాల పట్టింపులేనితనమా..? లేక రైతంగాన్ని మభ్యపెట్టడమా..? ప్రభుత్వాలే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. యూరియ కోసం రాష్ట్రంలో 45రోజులుగా రైతాంగం పడరాని పాట్లు పడుతూ, ఒక్క బస్తా యూరియా కోసం రాత్రి 4గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఆడ, మగ అనే తేడా లేకుండా రైతులు క్యూలైన్‌లలో పడిగాపులు కాస్తే, మరో పక్క చెప్పుల వరుసలు పెడుతూ, మరోపక్క పట్టాదారు పాస్‌బుక్‌లు పెట్టిన అధికార యంత్రాంగానికి ఇసమంతైన రైతులపై కనికరం కల్గడం లేదు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో సోమవారం హుజురాబాద్, జూపాక, మల్యాల, సైదాపూర్ మండలం వెన్నంపల్లి, శంకరపట్నం మండలం మెట్‌పల్లి, ఇల్లందకుంట సింగిల్‌విండోలలో యూరియా కోసం రైతాంగం పొద్దంత పడిగాపులు కాసిన, లైన్‌లలో వందలాది మంది రైతులు నిలబడ్డ ఆయా సహకార సంఘాలకు ఒక్కొక్క లారీలో 460 బస్తాలు రాగా, ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క బస్తా చొప్పున ఇచ్చారు. ఇంక వందలాది మంది రైతులకు యూరియా బస్తాలు దొరకకపోవడంతో ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని శాపనార్థాలు పెడుతున్నారు. మల్యాల సింగిల్‌విండోలో రైతులు బోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు పట్టుకుని పొద్దంత పడిగాపులు కాసిన, 600మంది రైతులకు 230మంది రైతులకు మాత్రమే ఒక్కొక్క బస్తా చొప్పున యూరియా సరఫరా చేసారు. దీనితో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరినాట్లు వేసి, ఇంత వరకు యూరియా చల్లలేదని వ్యవసాయ బావుల వద్ద వరి కలుపుతీసి, యూరియా చల్లుదామంటే ఒక బస్తా యూరియా లభించడంలేదని మల్యాలలో రైతులు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సిపిఐ ఇల్లందకుంట మండల కార్యదర్శి మాదారపు రత్నాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ద విధానాల వల్ల మునుప్పెనడు లేని విధంగా రైతులు యూరియా కొరత ఎదుర్కొంటున్నారని అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రత్నాకర్ ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. 600మందికిపైగా ఆడ, మగ రైతులు గొడుగులు చేతపట్టుకుని గంటల తరబడి బోరున కురుస్తున్న వర్షానికి పడిగాపులు కాసిన ఒక్క యూరియా బస్తా లభించకపోవడంతో రైతులు ఆవేదనతో వెనుదిరిగారు. మరికొన్ని చోట్ల రైతులు అన్నపానీయాలు లేక స్పృహ తప్పి పడిపోయారు. యూరియా కొరత వల్ల జిల్లా వ్యాప్తంగా రైతాంగం పడరాని పాట్లు పడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండు మాసాలుగా రైతుల కోసం అదనంగా యూరియా తీసుకువచ్చి అందించిన పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం యూరియా అందించే వరకు వరి, పత్తి, మిరప ఇతర ఆరుతడి పంటలు చేతికి రాకుండా రోగాల బారిన పడిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హుజురాబాద్ డివిజన్‌లో పొంచి ఉన్న యూరియా కొరతను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూర్ లక్ష్మణ్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని కరీంనగర్ జిల్లాకు తక్షణంగా 2000లారీల యూరియా తీసుకువస్తే తప్ప రైతాంగానికి యూరియా కొరత తీర్చాలేరని రైతులు తెగేసి చెబుతున్నారు. యూరియా ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామలకు రాజకీయ పార్టీల నాయకులు వస్తే నిలదీయడానికి రైతులు సిద్దంగా ఉన్నారని వారు హెచ్చరిస్తున్నారు.

# చోరీ కేసును చేదించిన పోలీసులు





**-చోరికి పాల్పడింది ఇరువురు మైనర్లు**

**-నిందితుల నుండి 22.71 తులాల బంగారు నగలు స్వాధీనం**

ధర్మపురి,(ప్రభాతవార్త):

ధర్మపురి పట్టణానికి చెందిన కొలేటి మల్లికార్జున్ ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తులు ఈనెల 30న చొరబడి, బంగారు ఆభరణాలను దొంగిలించగా చోరీ కేసును పోలీసులు 24 గంటల్లోపే చేదించి చోరికి పాల్పడిన ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకొని నగలను స్వాధీనపరుచుకున్నారు. ఇట్టి కేసుకు సంబంధించి జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ధర్మపురికి చెందిన బట్టల వ్యాపారి మల్లికార్జున్ ఈ నెల 30 న తన ఇంటికి తాళం వేసి షాప్ కు వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళాన్ని పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువా లాకర్ లో ఉన్న బంగారు నగలను ఎత్తుకెళ్లారు. దాంతో ఎస్ఐ ఉదయ్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేయగా, సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ తో పాటు సిబ్బంది విచారణ చేపట్టారు. సిసి కెమెరాల ఆధారంతో పాటు, తమ ఇంటలిజెన్స్ సిబ్బంది సహకారంతో చోరీకి పాల్పడింది సొంత అన్నదమ్ములైన ఇరువురు మైనర్లు అని గుర్తించడంతో సోమవారం వారిని ధర్మపురి పట్టణంలో అదుపులోకి తీసుకొని విచారించగా, చోరికి పాల్పడింది తామేనని అంగీకరించినట్లు పేర్కొన్నారు. దాంతో వారి నుండి 227.100 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకొని, నిందితులైన ఇరువురు మైనర్లను జగిత్యాల లోని జువెనైల్ జస్టిస్ బోర్డు యందు హాజరు పరిచినట్లు తెలిపారు. స్వాధీనపరచుకున్న ఆభరణాల విలువ సుమారు 22 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు..అలాగే చోరీలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ ఇండ్ల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బయటకు వెళ్ళినప్పుడు నగలు, నగదును ఇంటివద్ద దాచిపెట్టకూడదని సూచించారు. చివరగా కేసును అతి తక్కువ సమయంలోనే చేదించడంలో కృషి చేసిన సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సైలు ఉదయ్ కుమార్, రవీందర్ కుమార్, కానిస్టేబుళ్లు రమేష్ నాయక్, రణధీర్, రమేష్, రామస్వామి, ఆరిఫ్, మహేందర్ లను ఈ సందర్భంగా అభినందించారు.అలాగే కానిస్టేబుళ్లకు నగదు రివార్డును అందజేశారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజెఏసి) పిలుపుమేరకు సోమవారం కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన ధర్నా కార్యక్రమం విశ్వవిద్యాలయాల పరిపాలన భవనం ఎదుట నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ భిక్షం కాదని ఉద్యోగుల హక్కు అని నినాదాలు చేశారు.పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కిషోర్,ప్రధాన కార్యదర్శి ప్రసాద్ స్పష్టం చేశారు.ధర్నా కార్యక్రమంలో సూపరిండెంట్ భీమయ్య, రాజేశ్వరి, రమేష్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## పీక భరత్ నియామకం

గోదావరిఖని, (ప్రభాతవార్త):



యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రామగుండం నియోజకవర్గ కోర్డినేటర్‌గా రమేష్ నగర్‌కు చెందిన పీక భరత్ నియమితులయ్యారు. యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ హెడ్ మను 2జెన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కి, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్‌కి, మాజీ కార్పొరేటర్ ముస్తఫాకి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూళికట్ట సతీష్‌కి, జిల్లా స్టీరింగ్ కమిటీ సోషల్ మీడియా నాయకులు పీక అరుణ్ కుమార్‌కు భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

## వేగురుపల్లిలో అన్నదానం

మానకొండూర్, (ప్రభాతవార్త :



మండల పరిధిలోని వేగురుపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద సోమవారం మండల మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పాడల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలను చేపట్టి, గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని సతీష్ గౌడ్ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞల పొడగింపు

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), (ప్రభాతవార్త):

రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.09.2025 నుంచి 01.10.2025 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

## స్వాతంత్ర సమర యోధుడు రాంపల్లి కిష్టయ్య మృతి

మంథని-(ప్రభాతవార్త):



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,రిటైర్డ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ స్కూల్స్ రాంపల్లి కిష్టయ్య( 98 ) సోమవారం రాత్రి వృద్ధాప్యం కారణంగా హైదరాబాదులోని తన నివాసంలో మృతి చెదారు, కాగా మంగళవారం మంథని పట్టణంలోని ఆయన స్వగృహానికి రాంపల్లి కిష్టయ్య పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుక వచ్చారు . ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా ఆర్ డి ఓ సురేష్ తాసిల్దార్ కుమారస్వామి కిష్టయ్య భౌతిక కాయంపై జాతీయ జెండాను ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశి భూషణ్ గారి ఆకుల కిరణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు స్థానిక గోదావరి తీరంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## కాపలాకని వెళితే కరెంట్ షాక్‌తో మృతి

జగిత్యాల రూరల్ (ప్రభాతవార్త):

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన పెంట రాజవ్వ అనే వృద్ధురాలు 69 సంవత్సరాలు తన మక్క చేను లో పిట్టలు కొట్టేందు కోసమని సోమవారం ఉదయం 09 గంటలకు వెళ్ళగా తన మక్క చేనులో తెగిపడి పడి ఉన్న ఎల్ టి వైర్ ను గమనించకుండా కరెంట్ వైర్ పై అడుగు వేయడంతో షాక్ తో అక్కడికక్కడే మృతి చెందిందని మృతురాలి కొడుకు పెంట తిరుపతి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఓదెలలో గణపతి వద్ద అన్న ప్రసాదం ప్రారంభించిన తహసిల్దార్, ఎస్సై

ఓదెల, (ప్రభాతవార్త):



ఓదెల మండల కేంద్రంలోని మండల కార్యాలయం వద్ద ఉన్న గణపతి మండపంలో గణపతి నవరాత్రి సందర్భంగా సోమవారం మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ సతీష్ పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తో పాటు ఇతర అధికారులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గౌతమ్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ ఏపీఓ రమేష్ కంప్యూటర్ ఆపరేటర్ పవన్ కుమార్ సీసీలు శ్రీనివాస్ కొమురయ్య ముంజల మధు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు అసంశెట్టి నాగేష్ చింతం పున్నం పిహెచ్ సిబ్బంది ఇతర అధికారులు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో కీలక పాత్ర పోషించేది గురువులు మాత్రమే

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



జీవితంలో తల్లిదండ్రుదల తరువాత అంత గొప్ప బంధాన్ని, చెక్కు చెదరని స్థానాన్ని, కీలక పాత్రను పోషించేది గురువులు మాత్రమేనని పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ ఉప్పు రాజన్న అన్నారు. తన గురువు తుమ్మల రాంరెడ్డిని సోమవారం పెద్ద పల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ ఉప్పు రాజన్న సన్మానించారు. ఈ సందర్భంగా చిరు జ్ఞాపికను అందజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో తన అనుకున్న విజయాలను సాధించాలంటే మంచి గురువులను సాధించుకున్నప్పుడే మన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చగలు గుతామన్నారు. గురువులు తాము ఎంతో కష్టపడి ఎన్నో సంవత్సరాలు అహర్నిశలు కృషి చేసి నేర్చుకున్న విద్యలను ఏ కల్మషం లేకుండా గొప్ప మనసుతో శిష్యులకు నేర్పించి మనల్ని ఉన్నత స్థాయి శిఖరాలకు చేర్చడానికి వారి కృషి ఎంతో గొప్పదని కొనియాడారు.

# డెంగ్యూ వ్యాధి పై అవగాహన కరపత్రం ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త :**

డెంగ్యూ వ్యాధి పట్ల ఉన్న అపోహలను తొలగిస్తూ ప్రజలకు అవగాహన కొరకు విజయ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజేష్ రేగొండ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరపత్రాలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరియైన టైమ్ కు , సరియైన ట్రీట్మెంట్ తీసుకోవడమే ముఖ్యం మన్నారు. కోరుట్ల, అయిలాపూర్, కథలాపూర్, మేడిపెల్లి, మల్లాపూర్ మండలాల్లో డెంగ్యూ జ్వరం, వ్యాధులు వస్తున్న సూచనలు మనం రోజు చూస్తునే ఉన్నామన్నారు. కాబట్టి యుద్ధ ప్రాతిపదికన వ్యాధి నివారణ చర్యలు చేపట్టి ప్రజలు డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా కాపాడు కుందామని, ఈ డెంగ్యూ వ్యాధి ఆర్థోవైరస్ అనే సూక్ష్మ క్రిమి కారకంగా వస్తుందన్నారు. .డెంగ్యూ వ్యాధి లక్షణాలు : ఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా వస్తుందని, నొసలుపై ఎక్కువ నొప్పితో తలనొప్పి వస్తుందన్నారు. కండ్లు కదిలించినపుడు విపరీతమైన నొప్పిగా ఉంటుందని, కండరాలు కీళ్ళ నొప్పులుంటాయని, వాంతి అయినట్టు అనిపించడం శరీరంపై ఎర్రటి దద్దులు వస్తాయన్నారు. నాడి(పల్స్) తక్కువగా కొట్టుకోవడం, రక్తపోటు పడిపోవడం వంటి సూచనలు ఉంటాయన్నారు. వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు: దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలని, ఇళ్ళలోని కూలర్లు కుండలలో నీటిని ఖాళీ చేసి రెండు మూడు రోజులకు ఒకసారి ఎండబెట్టాలన్నారు. నీటి



ట్యాంకులపై తప్పనిసరిగా మూతలు పెట్టాలని, ఇంటి చుట్టుప్రక్కల నీటి నిల్వలు ఉంచకుండా చూడాలన్నారు. ఈడిస్ దోమ కృతిమంగా నిల్వ ఉన్న నీటిలో గుడ్లు పెడుతుందని, అక్కడే పెరుగునని, ఇంటి పరిసరాలలో సీసాలు, కొబ్బరి బొండాలు, కొబ్బరిచిప్పలు, వాడి పడేసిన టైర్లు, కుండలలో నీరు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అనుప్ రావు, డాక్టర్ ప్రియాంక, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, కొంతం రాజం, ఎందరి నాగభూషణం, అక్బర్, మురళి, ఆడెపు మధు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కరాటే బెల్టులు సాధించిన గ్రీన్ వుడ్ విద్యార్థులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణములోని పవన్ అకాడమీ శోటోకాన్ వారి ఆధ్వర్యములో కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అబ్దుల్ ముజిల్( బ్లాక్ బెల్ట్), శైమా మెహ్రీన్ ( మెరూన్ బెల్ట్),అబ్దుల్ ముక్సిత్ ( మెరూన్ బెల్ట్), బైరీ ప్రభాస్(మెరూన్ బెల్ట్), అఫీరా ఖానం(బ్లూ బెల్ట్),మహమ్మద్ అబుజార్(బ్లూ బెల్ట్),షేక్ అమన్(బ్లూ బెల్ట్),అబ్దుల్ ఆది(ఎల్లో బెల్ట్) సాధించడం జరిగింది.దీనికి ముఖ్య అతిథులుగా గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ రచ్చ( బ్లాక్ బెల్ట్ 7 వ డాన్), అరుముల్ల పవన్(బ్లాక్ బెల్ట్ 5 వ డాన్), మాస్టర్ ఆకాష్( బ్లాక్ బెల్ట్ 3 వ డాన్) గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ మోయిస్(డిస్ట్రిక్ట్ కరాటే వైస్ ప్రెసిడెంట్) పాల్గొన్నారు. బెల్ట్ సాధించిన విద్యార్థులను గ్రీన్ వుడ్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమెరియా సుల్తానా,అధ్యాపక బృందం అభినందించారు.

## ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" బుక్స్ అందజేత

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పాఠశాల స్థాయి నుంచి సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు అందించాలని సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం, ఫైజాం అకాడమీ ఆధ్వర్యంలో ఆరు నుంచి తొమ్మిది తరగతులకు "ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" అనే పుస్తకాలను అందజేశారు. ఈ పాఠ్యపుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, ఇన్చార్జి ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, రిసోర్స్ పర్సన్ లైన సిహెచ్ నాగరాజు, సంతోష్ లు పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థు లకు అందజేశారు. విద్యార్థులందరూ కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ డిజిటల్ థింకింగ్, డిజిటల్ సిటిజెన్షిప్ అనే అంశాలపై ఈ నాలుగు తరగతుల విద్యార్థులు అవగాహన పెంపొందించు కోవడం కోసం ఈ పాఠ్యపుస్తకాలను రూపొందించడం జరిగింది. ప్రధానో పాధ్యాయుడు మాట్లాడుతూ ఈ పాఠ్యపుస్తకాలను ఉపయోగించుకొని విద్యార్థులు భవిష్యత్తులో వస్తున్న సాంకేతిక విప్లవాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండా లన్నారు రిసోర్స్ పర్సన్లు విద్యార్థులకు అవసరమైన నైపుణ్యా లను అందించడంలో వారు ఎప్పుడూ అన్నివేళలా ముందు ఉంటామని, పాఠశాలకు వచ్చినటువంటి కంప్యూటర్లను వినియోగించి విద్యార్థు లను సాంకేతిక పరిజ్ఞానం వైపు తీసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సిపియస్ ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల యందు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జి యు యస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారి మేనిపేస్ట్ లో సీ, పీ, యస్, కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేస్తామని ప్రకటించారని, కానీ అధికారంలో వచ్చి దాన్ని మార్చి పోయారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్, రాజా కుమార్, ధన లక్షి శ్రీ, సుమలతలు పాల్గొన్నారు.

## గణనాథని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణ భీముని దుబ్బ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం గణనాథని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించచుకున్నారు. ఈ సందర్భంగా భీముని దుబ్బా యూత్ సభ్యులు జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు ఆడెపు మధు, ఏంబేరీ నాగభూషణం, రమేష్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు

## మోసం చేసిన సర్కార్ తో తాడోపేడో తేల్చుకుందాం.

**కోరుట్ల, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 50, లక్షల పెన్షనర్లకు 20, నె లలుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ఆరోపించారు. కోరుట్ల పట్టణంలో సోమవారం రోజున జిఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన పెన్షనర్ల బహిరంగ నియోజక వర్గ సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టి 20 నెలలవుతున్నా ఇచ్చిన హామీ అమలు చేయకుండా పెన్షనర్లను మోసం చేస్తున్న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 9, న హైదరాబాదులో నిర్వహించే పెన్షనర్ల బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపుని చ్చారు. 20 నెలల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపు తదితర సంక్షేమ పథకాలకోసం తాను చేసిన పోరాటం, దాని నేపథ్యాలను పేపర్, ఆడియో క్లిప్పింగ్స్ లతో సభకు వివరించి తన పోరాటపటిమను వివరించారు. విపక్షాల అసమర్థత, అధికార కరపక్షం నిర్లక్ష్యంతో పేదసమస్యలు గుర్తు రావని, హామీలను పట్టించుకోరని మండి పడ్డారు. తను ఎప్పుడూ.. అణగారిన వర్గాల పక్షంలోనే పోరాడుతానన్నారు. ఇక్కడ అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం తనకు కలుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ అందరికీ భరోసానిచ్చే బ్రాండ్ అని స్పష్టం చేశారు. ప్రభుత్వం పెన్షనర్ల పట్ల చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకే బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తున్నామన్నారు. వికలాంగులకు రూ.6000, తో పాటు వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు ఇతర పెన్షన్లన్ని డబుల్ చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు. నియోజకవర్ధ వ్యాప్తంగా వికలాంగులు, పెన్ష నర్లందరూ భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా విపక్ష పార్టీ నేతలు, పనులు, పెన్షనర్లు మందకృష్ణ మాదిగను మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ ఎమ్మార్పీస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్, దయ్యాల హనుమంతు, మాట్లబుచ్చయ్య , వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, జంబుకు నర్సయ్య, ఎండి ఫిరోజ్ బాబా, ఓం ప్రకాష్, గట్ల సాయి ప్రసాద్, ఎర్ర నర్సయ్య అఖిల్ రెడ్డి, రెడ్ల రమేష్, కేరళ శ్రీను ఓదురి రాజు గోండు రాజకుమార్ చెన్నారెడ్డి బుక్కి లత,పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగను. సన్మానించిన కోరుట్ల మండల ఎంఆర్పిఎస్ నాయకులు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇటీవలే రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు పొందిన సందర్భంగా కోరుట్ల మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాదిగ సంఘం నాయకులు అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, మారంపల్లి అంజయ్య, బాపురపు శ్రీనివాస్, రాగుట్ల రాజయ్య, సంజీవ్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే గృహ నిర్మాణ పనుల్లో ప్రాధాన్యత కల్పించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఇంటి యజమానులు, బిల్డర్లు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, టైల్స్, మార్బుల్ పనులకు గృహ నిర్మాణ పనుల్లో స్థానిక యూనియన్ కార్మికులకే ప్రాధాన్యత కల్పించాలని శ్రీ రాజరాజేశ్వర టైల్స్ అండ్ మార్బుల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తాండ్ర సదానందం, సాంస్కృతిక కళాకారుల సంక్షేమ సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రవి కోరారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తక్కువ ధరకు పని చేయడానికి స్థానికేతరులు ముందుకు వస్తున్నప్పటికీ, వారి పని నాణ్యత ఆశించిన స్థాయిలో ఉండటం లేదని తెలిపారు. నాసిరకం పనుల వల్ల ఇంటి యజమానులు ఆర్థికంగా నష్టపోతున్నారని, అంతేగాకుండా కొన్ని సార్లు పనులు మధ్యలో వదిలి వెళ్లిపోతున్నారని తెలిపారు. స్థానిక యూనియన్‌లో సభ్యులుగా ఉన్న కార్మికులను నియమించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలుంటాయని, ఒకవేళ




భవిష్యత్తులో ఏవైనా సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు. ఈ సమావేశంలో కోశాధికారి గడ్డం తిరుమల్, ప్రచార కార్యదర్శి మిరిపెల రవీందర్ రావు, ఉప్పు వెంకటేశ్వర్లు, భరణి రమేష్, గడ్డం శేఖర్, ఇరువురాళ్ల అంజి, కొండి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాధాకర స్థాయిలో తోపులాట, తొక్కిసలాట

-సమ్మక్క జాతరను తలపించిన యూరియా జాతర
-ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వంపోలీస్ సిబ్బంది కొరతతో మరింత ఇబ్బంది

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలో రోజు రోజుకి యూరియా కొరత పెరిగి పోతుంది. సోమవారం రోజున మండల కేంద్రం లో యూరియా కోసం రైతులు పడిన కష్టాలు చూస్తే చావును తలపించిన దృశ్యం మది మదిని ఆలోచింప చేసింది. సమ్మక్క జాతరను తలపించింది. గత మూడు రోజుల కిందట రైతులకు యూరియా కోసం వ్యవసాయ శాఖ అధికారులు స్లిప్పులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. సోమవారం రోజున స్టాక్ వస్తుందని తెలుసుకున్న రైతులు దాదాపు వందల సంఖ్యలో సింగిల్ విండో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. స్లిప్పులు ఉన్నవారు, స్లిప్పులు లేనివారు పెద్ద సంఖ్యలో గుమి కూడడంతో భారీ తోపులాట, తొక్కిసలాట జరిగింది. ఒక దశలో ఎవరికి ఏ ప్రమాదం సంభవిస్తుందో అనే భయానక వాతావరణం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న ఎస్సై సాయికృష్ణ ఘటన స్థలానికి వచ్చి పరిస్థితి సద్దు మనిగింప జేసే ప్రయత్నం చేశారు కానీ, ఎస్సై ఒక్కరే కావడం వెంట సిబ్బంది కూడా లేకపోవడం పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. ఒకే రోజు మూడు గ్రామాల్లో యూరియా పంపిణీ కావడం సరిపడా పోలీస్ సిబ్బంది లేకపోవడం రైతులు చాలా ఇబ్బందులు



పడ్డారు. పరిస్థితి తెలుసుకున్న తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ పోలీస్ సిబ్బంది తో వెంటనే రావడం వలన పరిస్థితి చక్క బడింది. అసలు ఈ యూరియా పంపిణీ విషయం లో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా ఫెయిల్ అయినట్లే అని రైతులు వాపోతున్నారు. రోడ్ల మీద రైతులతో లైన్లు కట్టిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు ఆయా రెవెన్యూ క్లస్టర్లు అయిన రైతు వేదికలో స్టాక్ వేసి పంపిణీ చేస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం యూరియా పంపిణీ చెయ్యడంలో విఫలం అయినట్లే అని వివిధ రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. క్యూ లైన్లు వికటించి రైతులు చనిపోయే పరిస్థితి ని ప్రభుత్వం తీసుకు వస్తుందని ధ్వజమెత్తుతున్నారు. కనీసం పూర్తి స్థాయిలో పోలీసుల పర్యవేక్షణలో పంపిణీ చేయాలని వారు కోరుతున్నారు.

## సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ఎంగా మోకాళ్ల తిరుమలరావు బాధ్యతల స్వీకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ ఎంగా నియమితులైన మోకాళ్ల తిరుమల రావు సోమ వారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో ఈ అండ్ ఎం శాఖ ఎంతో కీలకమైన పాత్ర కలిగి ఉందని, ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతోపాటు ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందని, ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. తనపై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి మోకాళ్ల తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ శాఖ సమర్థంగా పనిచేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా గిరిజనుల్లోని కోయ తెగకు చెందిన అధికారికి డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

## భూసమస్యలను కాలయాపన లేకుండా త్వరగా పరిష్కరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రెవెన్యూ సదస్సులలో పెట్టిన దరఖాస్తులు, రైతులకు చెందిన భూసమస్యలను కాలయాపన లేకుండా త్వరగా పరిష్కరించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డి.వేణుకు ఆయన వినతి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల్లో జిల్లాలో చాలా మంది రైతులు వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోసం మీ సేవలలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సుల్లో, జిల్లా కేంద్రంలోని ప్రజా వాణిలో, స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయాలలో గత కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకున్న ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం కావడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్యలను సులభంగా పరిష్కారం చేయాలనే ఆలోచనతో మేధావులతో చర్చించి భూభారతి చట్టం ప్రవేశపెట్టి దాని ప్రకారం బాధితులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుని నెలలు గడిచినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వం ఏమో భారీగా ప్రచారం చేస్తూ జూలై 31, లేదా ఆగస్టు 15 లోపు భూసమస్యల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, పరిష్కారం చేయలేదని దీని వల్ల భూసమస్యల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి భూసమస్యలను పరిష్కరించాలని, వాటి కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి, వారికి న్యాయం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కానగంటి రాజమ్మ, నీలం పాపయ్యలు ఇటీవల మరణించారు. మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం అగ్రికల్చర్ ఆఫీసు ముందు రైతుల తిప్పలు

-అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

మంథని రూరల్ ప్రభాతవార్త:




మంథనిలో యూరియా కోసం అగ్రికల్చర్ ఆఫీస్ ముందు రైతులు మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మంథనిలో సోమవారం మహిళలు రైతులు క్యూ లైన్ లో నిలబడి పడిగాంపులు కాశారు. నిలబడి యూరియా కోసం బిట్టు పల్లి ,ధర్మారం గ్రామాలకు చెందిన రైతులు క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడ్డారు. యూరియా కోసం రైతులు అధికారుల దగ్గరికి వెళ్లే సరికి మీ గ్రామాలలో ఫెర్టిలైజర్ షాపులో యూరియా అందుబాటులో ఉంది అని రెండు మూడు రోజుల్లో అగ్రికల్చర్ అధికారులు వచ్చి పంపిణీ చేస్తామని చెబుతున్నారని రైతులు అన్నారు. అగ్రికల్చర్ అధికార్లకు దగ్గర ఉన్న వారికి యూరియా ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంతసేపు క్యూలైన్లో నిలబడి సమయాన్ని వృధా చేశారని అధికారులపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులందరికీ సరిపడే యూరి అందించాలని వారి డిమాండ్ చేశారు.

## పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి

-నల్లబ్యాడ్జీలతో మండల ప్రజా పరిషత్ ఉద్యోగుల నిరసన

ముత్తారం, ప్రభాతవార్త:



పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే పాత పెన్షన్ అమలుపై జీవో విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో ఎంపిడిఓ సురేష్, ఎంపిఓ భాస్కర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది అంజయ్య, కోటేశం, పంచాయతీ కార్యదర్శులున్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు పన్నుతున్న ప్రభుత్వం





## -మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత

మెట్ పల్లి,ప్రభాతవార్త:

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత అన్నారు.ఇందులో భాగంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మండలంలోని రాజేశ్వర్ రావుపేట వరద కాలువ రివర్స్ పంప్ హౌజ్ నుండి నీటిని తీసుకువచ్చి తెలంగాణ తల్లి విగ్రహానికి సోమవారం జలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టు ను విచారణ పేరుతో ఎండబెట్టే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి, బోయినపల్లి చంద్రశేఖర్ రావు,గడ్డం రాజారెడ్డి,ఆకుల రాజారెడ్డి,శేఖర్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వినాయకుని నిమజ్జనానికి స్థలం పరిశీలించిన కమిషనర్ మోహన్

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :

వినాయకుని నిమజ్జనానికి స్థలం పరిశీలించిన కమిషనర్ మోహన్ జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్ ఆదేశాలతో సోమవారం పట్టణంలోని వట్టి వాగు వద్ద గణపతి నిమజ్జనం కొరకు ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కమిషనర్ మాట్లాడుతూ వట్టి వాగులో పూడిక తీయడం జరుగుతుందని వాగు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని గణపతి నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గుంతలలో మొరం పోయడం జరుగుతుందని తెలిపారు. వినాయకునికి నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలతో వచ్చి వినాయకుని నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. వినాయకులకు నిమజ్జనానికి క్రేన్ల సహాయంతో పాటు గజ ఈతగాల్ల ఆధ్వర్యంలో నిమజ్జనాలు



కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఏ ఈ దీపక్,ఆర్ ఐ అక్షయ్ కుమార్, ముజీబ్,టీఎంసీ సోమిడి శివ, రాజశేఖర్,మహేందర్,సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# వై యస్ ఏ ఆధ్వర్యంలో ఘనంగా వినాయకునికి నారికెల పలాభిషేకం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు వై యెస్ ఏ సభ్యుల ఆద్యర్యం లో ప్రతిష్టించిన వినాయక మంటపం లో సోమవారం ్నపఛలోహ వినాయకునికి వివిధ రకాల పుష్పాలతో అర్చన మరియు ప2ఛ ్రముతలతో వేదపండితులు వీదు మోళి ఆద్వర్యం లో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం నారికెలలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కొబ్బరి నీరు ఎంతో స్వచ్ఛ మైనది అని అందు వలన ప్రజలందరూ సుక సంతోషా లతో వుండాలని కొరు కున్నం అని అన్నారు కార్యక్ర్నమలో పూధరి శ్యామ్ సుధాకర్ శ్రీనివాస్ నర్స గౌఢ్ ్నగటుక రవి అరవింద్ చిన్నయ్య శ్రీను కృష్ణ ప్రసాద్ శ్రీదర్ ఇల్నే దుల బంగ్లా శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జి డిఎంహెచ్‌ఓగా డాక్టర్ వాణి శ్రీ

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ కే.విజయ భాస్కర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వి.వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో హన్మకొండ నుంచి పదోన్నతి పై వచ్చిన డాక్టర్ కె.విజయభాస్కర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షనులి మర్యాద పూర్వకంగా కలిశారు.

# సింగరేణి ఆర్జీ 2లో 111 శాతం బొగ్గు ఉత్పత్తి

జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2లో ఆగస్టు మాసానికి 5,78,400 టన్నులకు గాను 6,44,655 టన్నులతో 111శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఓబీ వెలికితీతలో 39,00,000 క్యుబిక్ మీటర్లగాను 43,41,916 క్యూభిక్ మీటర్లతో 111శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. 2025 26 ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 25,66,300 టన్నులకు గాను 33,02,189 టన్నులతో 129శాతం, ఓబీ వెలికితీతలో 2,36,50,000 క్యుబిక్ మీటర్లగాను 2,36,50,000 క్యూభిక్ మీటర్లతో 97శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని వివరించారు. రాబోయే రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకొని 202526 ఆర్థిక సంవత్సరంలో ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు వారు తెలిపారు.

# ఘనంగా ఐపిపిబి ఆవిర్భావ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రధాన తపాలా కార్యాలయంలో ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బానోతు నంద మాట్లాడుతూ తపాలా శాఖలో బ్యాంకింగ్ సేవలు ప్రారంభించిన స్వల్ప కాలంలోనే డివిజన్ పరిధిలో రెండు లక్షల 50 వేల ఖాతాలు తెరవడం జరిగిందని, డివిజన్ పరిధిలోని ప్రతి పోస్ట్ ఆఫీస్‌లో డిజిటల్ చెల్లింపులు, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, బాలల ఆధార్, మొబైల్ నెంబర్ అప్డేట్‌తోపాటు ఇంటివద్దకే బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ గీద కిరణ్ రెడ్డి, గౌరవ్ కుమార్, పోస్టల్ ఇన్స్పెక్టర్ అరికిల నరేశ్, పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తోర్తి రాజేశ్, హెడ్ పోస్ట్ మాస్టర్ బి. శ్రీనివాస్ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో వినాయకునికి చక్కర అభిషేకం

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యం లో ప్రతిష్టించిన వినాయకునికి అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యం లో సోమవారం చక్కెర అభిషేకం ఘనంగా నిర్వహించారు ఇట్టి పూజా కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మైలారాపు లింబాద్రి లక్ష్మీ ్మ దంపతులు పాల్గొన్నారు వేదపండితులు మారుతీ శర్మ ఆద్వర్యం లో వినాయకునికి బంగారు పువ్వులతో అభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమం లో చాడ చందు శైలజ దంపతులు పుల్లూరు నవీన్ మధుమిత దంపతులు జొన్న శ్రీనివాస్ స్వరూప దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సహస్ర దీపార్చన

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని ద్వారకా నగర్ లో సిద్ధి వినాయక భక్తి మండలి సభ్యులు ఏర్పాటు చేసిన గణేశుని వద్ద సోమవారం సహస్ర దీపార్చన నిర్వహించారు. 1000 దీపాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, శ్రీనివాస్, శ్రీకాంత్, మధునయ్య, కత్తెర్ల శ్రీనివాస్, కుమార్, రవితేజ తదితరులున్నారు.

## గణపతి వద్ద ఘనంగా కుంకుమ పూజలు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రం లోని ఎస్సి కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం వినాయకుని మండపంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ చేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మాట్ల కుమార్ మాజీ ఉపసర్పంచ్ రాచర్ల రాజేశం, తీర్థాల కుమార్,మాజీ వార్డు సభ్యులు కొండ లక్ష్మణ్ రేగుల సదానందం రాచర్ల ఓదెలు రాచర్ల రమేష్ రేగుల రాజేశం రాచర్ల ప్రభాకర్, రాచర్ల కుమార్ రాచర్ల రాజేశం మాట్ల రాజేశం కల్లెపెల్లి నరసయ్య యువకులు మహిళలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

*సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని , ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షి ంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం 8 వేల 811 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5292 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 2921



ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 146 గోడల దశ వరకు, 451 ఇండ్లు రూఫ్ వరకు 1ఇంటి నిర్మాణం పూర్తి జరిగాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి ప్రైస్ కమిటీ ద్వారా ధరలు నియంత్రించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నిరసన

*సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త*



కలెక్టరేట్ ముందునల్ల చొక్కా, నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన తెలిపారు.టీజీజేఏసీ రాష్ట్ర కమిటీ నాయకులు మారం జగదీష్, ఏలూరి శ్రీనివాస రావుల పిలుపు మేరకు సెప్టెంబర్ 1 నాడు అన్ని జిల్లాలల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్న తరుణంలో, సోమవారం సిరిసిల్ల కలెక్టరేట్ ముందు ఉద్యోగులందరు ఉదయం 10 గంటలకు నిరసన చేపట్టడం జరిగింది, జిల్లాలోని వివిధ సంఘాలు టీజీవో అండ్ టి ఎన్ జి ఓ, ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్స్, కార్మిక సంఘాల తదితర నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఎలుసానీ ప్రవీణ్ కుమార్, కన్వీనర్ సమర సేన్, కార్యదర్శులు సయ్యద్ జబి, గాజుల సుదర్శనం లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచిన అంశం సిపిస్ ను రద్దు చేసి పాత పెన్షన్ (ఓపిఎస్) ను అమలు చేస్తామని చెప్పిన హామీ ను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పిఆర్ సి అమలు కాలేదని, డి. ఎ, పెండింగ్ బిల్లులు అలాగే ఉన్నాయని విటన్నిటిపై దశల వారీగా ఉద్యమాలు చేయడానికి రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 1 నుండి పెన్షన్ విద్రోహ దినంగా ప్రారంభమవుతున్న నిరసన కార్యక్రమానికి సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయానికి అనేక సంఘాల నుండి నల్ల చొక్కా లతో తరలి వచ్చారని, అలాగే హైదరాబాద్ లో ఈరోజు సాయంత్రం భారీ ఎత్తున నిర్వహిస్తున్న హైదరాబాద్ సభకు జిల్లా నుండి నాయకులు పాల్గొనడానికి వెళుతున్నట్లు తెలిపారు. పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమంలో టిఎన్ జి ఓ అసోసియేట్ ప్రెసిడెంట్ మెట్ట శ్రీకాంత్, కోశాధికారి ఎం.డి రియాజ్ పాషా, టీ. జీ. ఒ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ జోగం రాజు,కోశాధికారి అహ్మద్ రసూల్, జాయింట్ సెక్రటరీ బి. శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ. బి. సాగర్, మహిళ ఉపాధ్యక్షురాలు జానకి, ట్రెసా అధ్యక్షులు జయంత్ కుమార్, ఎ. ఇ. ఇ అధ్యక్షులు ఎం. వెంకట్ రెడ్డి ఎ. ఇ. వో అధ్యక్షులు లక్ష ్మణ్, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు అనిల్, ఎ. ఎస్. వో అధ్యక్షులు సుమన్, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు జీవన్, దేవాదాయ శాఖ ఫోరమ్ అధ్యక్షులు ఎడ్ల శివకుమార్, సభ్యులు అధ్యాపకులు. శేఖర్, గోపి,జయభారత్ రెడ్డి తదితర శాఖల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్ శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యాదవ సంఘం అధ్యక్షుడిగాబొలవేని ఎల్లం యాదవ్,ఉపాధ్యక్షులుగా బోడపట్ల బాబు,ప్రధాన కార్యదర్శిగా జక్కుల రాజు,కోశాధికారిగా జక్కుల తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా వర్కల ఆంజనేయులు,బొలవేని కళ్యాణ్,బోడపట్ల సాయి కుమార్,వర్కల దేవరాజు, ముచ్చర్ల పోచయ్య లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షుడు ఎల్లం యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి ఐక్యతకు,కృషి చేస్తానని పేర్కొన్నారు.యాదవులు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## కే సి ఆర్ పై కాంగ్రెస్ కుట్ర రాజకీయం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కేసీఆర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తుందని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు అన్నారు.మండలములోని పొత్తూరులో విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వ కృషితోనే తెలంగాణ సస్యశ్యామలంగా మారిందన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెప్పడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్,గుంటి అంజయ్య, బండారి మహేష్,కోల రాజు,ఏనుగుల నవీన్,బండారి మహేందర్,గుంటి నాగార్జున,అనిల్,ఈరు నవీన్,గుంటి శ్రీకాంత్,గుంటి శ్రీకాంత్,బండారి సాయి,పోలే శివ,గుంటి మధు పాల్గొన్నారు.

## రైతులకు సకాలములో యూరియా అందించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని వెల్జిపూర్, గూడెపుపల్లి,ఓబులాపూర్ గ్రామాల పరిధిలో ఉన్న రైతులకు తక్షణమే యూరియా అందించాలని ప్యాక్స్ పాలక వర్గ సభ్యులు నవీన్ డిమాండ్ చేశారు.గత 20 రోజుల నుండి మండల వ్యవసాయ అధికారి దృష్టికి రైతుల దీన పరిస్థితిని వివరించిన ఫలితం లేదన్నారు. సానుకూలంగా స్పందించి ఎట్టి పరిస్థితుల్లో మూడు గ్రామాలకు ఒక లారీ కేటాయిస్తానని హామీ ఇచ్చినా కానీ ఇప్పటివరకు ఈ గ్రామాల రైతులకు యూరియా కేటాయించలేదన్నారు.దయచేసి ఇప్పటికైనా పరిస్థితిని అర్థం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన దీనిపై మండల వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని వెల్జిపూర్, గుడపల్లె మరియు ఓబులాపూర్ గ్రామ రైతులను ఆదుకోవాలని కోరారు.

## సకాలములో యూరియా అందించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని వెల్జిపూర్, గూడెపుపల్లి,ఓబులాపూర్ గ్రామాల పరిధిలో ఉన్న రైతులకు తక్షణమే యూరియా అందించాలని ప్యాక్స్ పాలక వర్గ సభ్యులు నవీన్ డిమాండ్ చేశారు.గత 20 రోజుల నుండి మండల వ్యవసాయ అధికారి దృష్టికి రైతుల దీన పరిస్థితిని వివరించిన ఫలితం లేదన్నారు. సానుకూలంగా స్పందించి ఎట్టి పరిస్థితుల్లో మూడు గ్రామాలకు ఒక లారీ కేటాయిస్తానని హామీ ఇచ్చినా కానీ ఇప్పటివరకు ఈ గ్రామాల రైతులకు యూరియా కేటాయించలేదన్నారు.దయచేసి ఇప్పటికైనా పరిస్థితిని అర్థం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన దీనిపై మండల వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని వెల్జిపూర్, గుడపల్లె మరియు ఓబులాపూర్ గ్రామ రైతులను ఆదుకోవాలని కోరారు.

## ఈనెల 6న సిరిసిల్లలో గణేష్ నిమజ్జనం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్తాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈనెల 6న గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చేపూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. సిరిసిల్లలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం శనివారం ఆరవ తేదీన జరుపుకోవాలని ఆదివారం చంద్రగ్రహణం ఉండటంతో విగ్రహాలను నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు.




## టెక్స్టైల్ పార్కు కార్మికుల కూలీ పెంచేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

*సిరిసిల్ల బ్యూరో, , ప్రభాతవార్త*

పార్కులో ప్రభుత్వ ప్రైవేటు వస్త్రాలకు సంబంధించిన కూలి పెంచాలని కార్మికులు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకుంది. ఆందోళన లో భాగంగా కార్మికులందరూ పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ , జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల రమేష్ చంద్ర , గురజాల శ్రీధర్ లు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొని వెంటనే కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ కార్మికుల కూలీ పెంచే విధంగా చర్యలు తీసుకొని సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ , కార్యదర్శి కోడం రమణ , జెల్ల సదానందం , దూడం సంపత్ , ఆకు బత్తిని శ్రీకాంత్ , ఆడెపు రవి , సంపత్ , శ్రీనివాస్ , వెంకటేష్ , రంగయ్య , మహేష్ , ఆంజనేయులు , అంబదాస్ , భాస్కర్ , శ్రీధర్ , కనుకయ్య , సత్యనారాయణ , రమేష్ , అంబదాస్ , రాజేష్ , శంకర్ , వేణు , రాజశేఖర్ టెక్స్టైల్ పార్క్ కార్మికులు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి రాజన్న

*సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

*సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 01, ప్రభాతవాప్రజావాణితో*



సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్డీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్టర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి.

# పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

-తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జగిత్యాల జిల్లా చేర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబు

-సిపిఎస్‌ను అంతం చేసే వరకు ఉద్యోగుల పోరాటం ఆగదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




సెప్టెంబర్ 1, 2004 నుండి ప్రవేశ పెట్టిన సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జగిత్యాల జిల్లా చేర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు ల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా టీజీఈజెఏసీ భాగ స్వామ్య సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కంట్రీబుటరి పెన్షన్ విధానం అంతమయ్యే వరకు విశ్రమించకుండా పాత పెన్షన్ విధానాన్ని సాధించుకోవాలని సంకల్ప బలంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి సీపీఎస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబు లు మాట్లాడుతూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు గారల పిలుపు మేరకు సిపిఎస్ పెన్షన్ విధానాన్ని ఖండిస్తూ ప్రభుత్వ ఉద్యోగులందరూ సెప్టెంబర్ 1ని విద్రోహ దినం గా పాటిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టో లో పొందుపరచిన సందర్భంగా వెంటనే స్పందించి నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యోగ సంఘాల పోరాటం ఆగదని అన్నారు. తదుపరి ఈరోజు మధ్యాహ్నం 03.00 గంలకు హైదరాబాద్ ఆర్టీసి కళా భవన్ లో జరిగే పాత పెన్షన్ సాధన పోరాట సభకు అధిక సంఖ్యలో సభ్యులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్‌లు ఎండీ. వకీల్, మచ్చ శంకర్, తుంగూరి సురేష్, ఎన్నం రాంరెడ్డి, హరి అశోక్ కుమార్, ఎల్లా గంగరాజాం, శ్యామ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, టీజీవో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, ట్రెసా చేలుకల కృష్ణ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అరుణ, జిల్లా నాయకులు ఎస్టీయు భైరం హరికిరణ్, టీఆర్టీఎఫ్ శ్రీనివాస్ గౌడ్, యూటీఎఫ్ భూమేశ్వర్, నరేందర్, మహమూద్, సాహెద్ బాబా, గణేష్, రవీందర్, విశ్వనాధం, రవిచంద్ర, రవీందర్, హన్మంత రెడ్డి, ప్రభాకర్ రావు, రాజేందర్, రవి కుమార్, రాములు, సుగుణాకర్, శ్రీనివాస్ స్వామి, హరిప్రసాద్, ప్రమోద్, మధుకర్, నారాయణ, రాజేందర్, ముజేహిద్ ఖాన్, చంద్రయ్య, శైలజ, శ్రావణి, నారాయణ, దివ్య, సృజన, లక్ష్మి ్ర, లావణ్య, బేగ్, ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజల్లో మంచి పేరు వస్తుంది

◆విధినిర్వహణలో విద్యుత్ శాఖకే వన్నె తెచ్చిన ఏడీఈ మనోహర్

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్


మెట్ పల్లి, ప్రభాతవార్త:





విధినిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని, ఉద్యోగ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తిస్తే అటు ప్రజల్లో, ఇటు అధికారుల్లో దురిశెట్టి మనోహర్ విద్యుత్ శాఖ ఏడీఈ గా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి టీజీ ఎన్పిడిసిఎల్ ఏడీఈ దురిశెట్టి మనోహర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం పట్టణంలోని విధిత్ రెడ్డి గార్డెన్ లో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్(ఏడీఈ కుమారుడు), మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు వివిధ జిల్లాల విద్యుత్ ఉద్యోగులు, యూనియన్ నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. దురిశెట్టి మనోహర్ తన ఉద్యోగ బాధ్యతలు నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసి విద్యుత్ శాఖలోనే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఆయన కృషి, అంకితభావం సిబ్బందికి ప్రేరణగా ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ప్రతి ఉద్యోగి తమకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని, తద్వారా ప్రజల నుంచి మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. మనోహర్ ఉద్యోవిరమణ అనంతరం కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని దీంతో పాటు కుటుంబ సభ్యులకు కొంత సమయం ఇచ్చే అవకాశం లభించిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. మనోహర్ వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించారని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు. కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో మనోహర్ ఏ.ఈ స్థాయిలో నుండి విధి నిర్వహణలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని, రైతులకు విద్యుత్ పట్ల మెలకువలు పంట పొలాలకు వెళ్లి సలహాలు సూచనలు అందించి, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈసందర్భంగా దురిశెట్టి మనోహర్ ను జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులు, పలువురు అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం మనోహర్ తో ఉన్న అనుబంధాన్ని విద్యుత్ శాఖ అధికారులు పంచుకున్నారు. మనోహర్ నిజాయితీతో సేవలందిస్తూ విద్యుత్ శాఖకే వన్నె తెచ్చారని పలువురు అధికారులు అభినందించారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు, సహోద్యోగులు, బంధువులు పాల్గొని మనోహర్ కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## జగిత్యాల వార్త



### జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి

# సమస్యలపై కలెక్టర్‌కి వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా బిజెపి ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల లో గల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ కోరుట నియోజకవర్గం లోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని రీఓపెన్ చేయాలని అలాగే జగిత్యాల నుండి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అలాగే జగిత్యాల జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగినటువంటి అవకతవకలపై విచారణ జరిపి వారిపై తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరినారు అంతేకాకుండా ధర్మపురి లో గల దేవస్థానం ను ప్రసాద్ స్కీం కిందికి తీసుకురావాలని మరియు ధర్మపురిని డివిజన్ కేంద్రంగా మార్చాలని మరియు ధర్మపురిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని కోరినారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్గొండ తిరుపతి పిల్లి శ్రీనివాస్ మరియు వడ్డే పల్లి శ్రీనివాస్ కళావతి దశరధి రెడ్డి భూమి రమణ కుమార్. కళావతి. జుంబర్తి దివాకర్ పట్టణ అధ్యక్షులు కుక్క గంగాధర్ ఆముదరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ బాస్కట్ బాల్ టోర్నమెంట్‌కి

# ఎంపికైన కేజీఆర్ స్కూల్ విద్యార్థిని

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల మండలం రూరల్ మోతే లో గల కేజిఆర్ స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న వడ్డేపల్లి సుధ్వని అనే విద్యార్థిని ఇటీవల గద్వాల జిల్లా ఉత్తనూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కట్ బాల్ టోర్నమెంట్ లో 75 జూనియర్ ఛాంపియన్ షిప్ టీంకి మెరుగైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం పట్ల ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి విద్యార్థిని అభినందించారు జాతీయ స్థాయి పోటీలు ఈనెల సెప్టెంబర్ 2 నుంచి 9వ తేది వరకు పంజాబ్ లోని లూథియానా లో జరగనున్నాయి స్కిర్మిస్ బాస్కట్ బాల్ అకాడమీ ఫౌండర్ శ్రీరామ్ సంపత్ విజ్ఞాన్ ఇచ్చిన కోచింగ్ లో ప్రతిభను కనబరిచి నేషనల్ బాస్కట్ బాల్ టోర్నమెంట్ టీంకు సెలక్ట్ అయ్యానని విద్యార్థిని పేర్కొన్నారు విద్యార్థి నేషనల్ టోర్నమెంట్ కు ఎంపిక కావడంతో పలువురు అభినందించారు

# వరద సహాయ చర్యలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచిన సీఎం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు. వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశించారు.



# సిబిఐకి అప్పగించడంతో బిఆర్ఎస్‌లో వణుకు మొదలైంది

**-పీసీ ఘోష్ కమీషన్ అన్ని ఆధారాలు బయటపెట్టింది**

**-బిఆర్ఎస్ నాయకులు జైలుకు వెళ్ళక తప్పదు**

**-సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణకు సీబీఐకి అప్పజెప్పడంతో బిఆర్ఎస్ నాయకుల్లో వణుకు మొదలైందని, ఎలాగైనా ప్రజలను గందరగోళం లో పడేయాలని డ్రామాలకు తెరలేపారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మానేర్ డ్యాం నీళ్లు తీసుకొచ్చి కాళేశ్వరం జలాలు అంటూ అమరవీరుల స్తూపంపై నీళ్లు చల్లి అమరవీరులను అవమానపరిచారని అందుకే అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం సోమవారం చేశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ అన్ని ఆధారాలు బయట పెట్టిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మిగితా బ్యారేజీలు లింక్ కెనాల్



లలో కూడా నాసిరకం నాణ్యత లోపం ఉందన్నారు. ఇన్నాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆహా ఓహో అని పొగడిన బిఆర్ఎస్ నాయకులకు అవినీతి బండారం బయటపడుతుండడంతో డ్రామాలు మొదలుపెట్టారని అన్నారు. ఎన్ని డ్రామాలు చేసినా చివరకు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జైలుకు వెళ్ళక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబ్, వెన్న ఎండి చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**-ప్రజావాణికి 269 దరఖాస్తులు**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 269 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను సమీక్షి ంచారు. ప్రజా వాణిలోని అన్ని పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులతో సమావేశం: ప్రజావాణి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. 15 సంవత్సరాలు నిండిన బాలికలు, 50 సంవత్సరాలు పైబడిన మహిళలు, దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని డిఆర్డిఓ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో చదివే బాలికలను ఈ సంఘాల్లో చేరేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ముఖ గుర్తింపు హాజరును ఉపాధ్యాయుల సాధారణ సెలవులతో



సోమవారం నుండి లింక్ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి వసతులు, సౌకర్యాల నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, స్థలాల వివరాలను సమర్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంలో అర్హులంతా లబ్ధి పొందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ ్మ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు

**-వెల్ది, వేగురుపల్లిలో సొసైటీ ఎదుట బారులు**

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండలంలో వెల్ది, వేగురుపల్లి గ్రామాలలోని రైతులు యూరియా కోసం తిప్పల తప్పడం లేదు. మానకొండూరు మండల పరిధిలోని ఊటూర్ ప్రాథమిక సహకార సంఘం పరిధి వెల్ది, వేగురుపల్లి గ్రామాలలోని సొసైటీల ఎదుట ఆయా గ్రామాల రైతన్నలు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ పట్టుకొని తెల్లవారుజాము, సాయంత్రం అంటూ సమయపాలన లేకుండా తమ పనులను పక్కన పెట్టి యూరియా కోసం మహిళలు కూడా గంటల తరబడి క్యూలో నిలబడుతూ పడిగాపులు కాస్తున్నారు. వెల్ది లో 300 బస్తాలు, వేగురుపల్లిలో 350 బస్తాలు సొసైటీ కి రావడంతో రైతుకు ఒక్కొటే యూరియా బస్తా మాత్రమే ఇవ్వాలని సొసైటీ నిర్వాహకులు టోకెన్లు జారీ చేశారు. గంటల తరబడి ఎరువుల దుకాణం ముందు క్యూలో నిలబడితే ఒకే బస్తా ఇవ్వడంతో ఆయా



గ్రామాల రైతులు అసహనం వ్యక్తం చేశారు. రెండు ఎకరాల నుండి సుమారు పది ఎకరాల వరకు ఉన్న రైతులకు, కౌలు రైతులకు ఒకే బస్తా పంపిణీ చేయడంతో అసహనంతో వెనుతిరిగి వెళ్ళిపోయారు. వరి పంట పొట్ట దశలో యూరియా తప్పనిసరి అవసరమైనప్పటికీ సరిపడే యూరియా అందుబాటులో లేకపోవడంతో పంట సాగుకు సమయానికి ఎరువులు అందించకపోతే పంట దిగుబడి రాక నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేగురుపల్లిలో సాయంత్రం నుండి సొసైటీ ఎదుట రైతులు క్యూలో రాత్రి సమయం వరకు నిలబడ్డారు. జిల్లా అధికారులు స్పందించి రైతులకు సరిపడే యూరియా బస్తాలను అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# నీలం మదన్నను కలిసిన మత్స్య కార్మిక సంఘం నాయకులు

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన టీఎంపీఎస్ జిల్లా ప్రధాన కీసర సంపత్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సూ చనల మేరకు సోమ వారం కాంటెస్ట్ ఎంపీ నీలం మద న్నను పటాన్చెరువు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం జిల్లా ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో టిఎంపిఎస్ అధ్యక్షులు కూనాచల మహేందర్, జిల్లా మత్స్య కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు పెసర కుమారస్వామి, పారిశ్రామిక సహకార సంఘం ముత్తారం అధ్యక్షులు అరిగే ప్రభాకర్ తాడికల్ మాజీ వార్డు సభ్యులు జోడు బాలరాజూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భూమ ప్రవీణ్ కీసర వెంకటేష్ జిల్లా టిఎంపిఎస్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నేత ముక్కెర సతీష్‌కు సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందినయువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా ఇటీవల నూతనంగా నియమితులైన ముక్కెర సతీష్ కుమార్ ను సోమవారం జిల్లా యువజన కాంగ్రెస్ నాయ కులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ నేతలు మట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారికి పార్టీ లో సముచిత స్థానం ఉంటుందన్నారు. అలాగే సోషల్ మీడియాలో నిత్యం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల కు అందేలా కృషి చేయాలన్నారు. ముక్కెర సతీష్ గత కొంతకాలంగా పార్టీ కోసం చేస్తున్న సేవలను గుర్తించి యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా నూతన బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, కిమ్ ఫహద్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్ళపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, మొహమ్మద్ అజీమ్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్ గౌడ్, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, కరీంనగర్ మండల ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

**-ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యాపకుల నిరసన**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ ఎస్సారార్ ప్రభుత్వ అటనామస్ డిగ్రీ కళాశాలలోని సీపీఎస్ అధ్యాపకులు, సోమవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి సీపీఎస్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సెప్టెంబర్ 1, 2004 తేదీన పాత పెన్షన్ స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ ఒకటవ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ సీపీఎస్ ని రద్దు చేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, ప్రభుత్వం పెట్టే బిక్ష కాదని సీపీఎస్ ఉద్యోగుల జీవితాలు గాలిలో దీపంలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యాపకుల సామాజిక భద్రత, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ అధ్యాపకులు డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ ఆర్ రామకృష్ణ, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ బూర్ల నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

# చేతిరాత పోటీల ఫలితాలు విడుదల చేసిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో పారమిత విద్యాసంస్థల సహకారంతో నిర్వహిస్తున్న కరీంనగర్ జిల్లాస్థాయి చేతిరాత పోటీలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ముందుగా మండలస్థాయి చేతిరాత పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థుల జాబితాను కలెక్టర్ పమేలా సత్పతి, సోమవారం విడుదల చేశారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల నుండి మొత్తం 584 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా ప్రతీ మండలం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థుల చొప్పున మొత్తం 48 మంది విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేశారు. ఈ విద్యార్థులు ఈ నెల 7న పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కలెక్టర్, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పారమిత పాఠశాల డైరెక్టర్ కె.హన్మంత రావు, చేతిరాత నిపుణుడు దిడ్డి అభినవ్ పాల్గొన్నారు.

## ఈనెల 3 నుండి మండల స్థాయి క్రీడోత్సవాలు

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
ఈనెల 3 నుండి 6వ తేది వరకు హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హుజూరాబాద్ మండల స్థాయి టోర్నమెంట్, ఎంపికలు జరుగనున్నట్లు హుజూరాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ఎమ్మార్సీలో మాట్లాడుతూ ఈనెల 3న 14, 17 సంవత్సరాల బాలబాలికల ఖో ఖో, 4వ తేదిన కబడ్డీ, 6వ తేదిన వాలీబాల్, అథ్లెటిక్స్ అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు తప్పకుండా హెచ్ఎం సంతకం చేయబడిన బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ ను తీసుకువచ్చి ఎస్జిఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్ కు అందజేయాలని, ఎలాంటి సందేహాలున్న 8096791096 ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## ఎంజెపి బాలికల పాఠశాలను సందర్శించిన పలువురు అధికారులు

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
గురుకుల పాఠశాల ఆర్సీ ఓ అంజలి, హుజూరాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, ఎంఈఓ భూపతి శ్రీనివాస్ హుజూరాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలలో



ఇద్దరు విద్యార్థినీలను ఎలుకలు కరిచిన సంఘటనతో సోమవారం పాఠశాలను సందర్శించారు. ఎలుకలు కరిచిన బాలికలను పిలిచి పలు విషయాలను అడిగి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి గురుకుల పాఠశాలలో చదివే పిల్లలందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత సక్రమంగా ఉండే విధంగా సిబ్బంది చూసుకోవాలని, తగిన చర్యలు ప్రిన్సిపాల్ తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్య విషయంలో, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించడం చేయరాదన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ఉన్న గదులన్నిటిని పరిశీలించి ప్రిన్సిపాల్ కు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, జిల్లా ఆరోగ్య సలహాదారు పంజాల ప్రతాప్, పలువురు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం నీళ్లతో అమరవీరుల స్థూపానికి అభిషేకం

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**
బిఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపానికి కాళేశ్వరం నీళ్లతో బిఆర్ఎస్ నాయకులు సోమవారం అభిషేకం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం యూరియా కోసం క్యూలో నిలుచున్న రైతులతో రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్లతో రాష్ట్రం సస్యశ్యామలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు ఇవ్వకుండా రైతాంగాన్ని వంచిస్తోందని అన్నారు. యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతన్నకు సరిపడా యూరియా అందించలేని ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని అన్నారు. యూరియా అందించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, సీనియర్ నాయకులు వర్ధినేని రవీందర్ రావు, వార్త మల్లారెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, ఇమ్రాన్, ఐలయ్య, లావణ్య, శ్రీధర్, యాదగిరి, తిరుపతి, నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నార



## బిసిలకు 42 శాతం బిల్లు పట్ల హర్షం

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**
బిసిలకు 42 శాతం బిల్లు పట్ల ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, బిసి కుల జన గణన మండల కన్వీనర్ మార్త రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శాసనసభ



సమావేశాలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభలో ఏకగ్రీవంగా శాసన సభ్యులు అందరు కలిసి తీర్మానం చేసినందుకు ఎమ్మెల్యేలందరికి ధన్యవాదాలు అన్నారు. ఇప్పుడైనా బిసిలు ఎదగడానికి చట్టసభలలో, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయుటకు చిత్తశుద్ధితో అన్ని పార్టీలు అమలు చేయుటకై గవర్నర్ ను కలవడానికి వెళ్లిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క వాగ్దానాన్ని అమలు పరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో జాప్యం చేయడం తగదని పేర్కొన్నారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు రేషన్ కార్డు ఇవ్వడం అభినందనీయమన్నారు.

## జియఉద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన జనసేన పార్టీ నాయకులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలం మర్రిపెల్లి గూడెం గ్రామంలో రెండు రోజుల క్రితం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు జియఉద్దీన్ మరణించారు. ఆయన మరణానంతరం తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ నేమూరి శంకర్ గౌడ్, జనసేన



పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ ఆర్కె సాగర్ సూచనల మేరకు జియఉద్దీన్ కుటుంబాన్ని పరామర్శించారు. శంకర్ గౌడ్, సాగర్ కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ వారికి భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా క్రియాశీలక సభ్యత్వం ద్వారా వర్తించే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా ఇన్సురెన్స్ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ నాయకులు బైరగొని అరవింద్ గౌడ్, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు తగరపు శ్రీనివాస్, కరీంనగర్ నియోజకవర్గ నాయకులు న్యాంతాబాద్ జనార్ధన్, కమలాపూర్ మండల నాయకులు జిల్లాల మహేష్, ఇంగే శ్రీనివాస్, కుసుంబ సాంబ శివరావు, పోరండ్ల రాము పాల్గొన్నారు.

## రోడ్డు కోసం రోడ్డు పై బైఠాయించిన పంగిడిపల్లి గ్రామస్తులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డు వేయాలని కోరుతూ కమలాపూర్ మండల కేంద్రంలోని పంగిడిపల్లి క్రాస్ వద్ద హుజూరాబాద్ - పరకాల ప్రధాన రహదారి పై బైఠాయించారు. గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారిందని, దీని వల్ల తమకు నిత్యం ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు సమస్య పరిష్కారం కోసం గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నామని, అయితే ఎవరు పట్టించుకోవట్లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న కమలాపూర్ ఎంపిడివో, తహశీల్దార్, ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడుతూ రోడ్డు పనులకు సంబంధించి కాంట్రాక్టర్ తో మాట్లాడినట్లు, వర్షాలు తగ్గిన వెంటనే రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని కాంట్రాక్టర్ నుంచి హామీ వచ్చిందని తెలిపారు. దీంతో గ్రామస్తులు శాంతించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.



# హుజూరాబాద్ వార్త



## పాత ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
ఓపిఎస్ విధానాన్ని రద్దు చేసి సిపిఎస్ విధానాన్ని అమలు చేయడం వల్ల పెన్షన్ విధానాన్ని కోల్పోతున్నామని నిరసిస్తూ విధులు సమయం పూర్తి



అయ్యాక సోమవారం శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ వాణి, వార్డు ఆఫీసర్ లక్ష్మి నారాయణలు మాట్లాడుతూ 2004 యాక్ట్ ప్రకారంగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ చేయడం వల్ల పెన్షన్ స్కీమ్ విధానాన్ని తాము కోల్పోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలుకు డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి. రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, శ్రీనివాస్, టీపిబిఓ దీపిక, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

**-- తెలంగాణ ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో.....**

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకొని తెలంగాణ ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం జమ్మికుంట ఎదురుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి జమ్మికుంట మండల విద్యాధికారి హేమలతకి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు దబ్బెట రవీందర్, పురుషోత్తం మూర్తి, మిడుదల నాగరాజు, రజాక్, సమ్మయ్య, దేవరాజ్, విఐఎం శ్రీనివాస్, మహేందర్, కరుణాకర్ రెడ్డి, రజని, వైశాలి, హరీష్, వెంకటేశ్వర్లు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నావిక దళ ఉద్యోగిని సన్మానించిన గ్రామస్థులు

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన పానుగంటి అభినవ్ గత సంవత్సరం ఇండియా నేవీ పరీక్షల్లో ఉత్తీర్ణతను పొంది ఉద్యోగానికి ఎంపికై, అనంతరం ఒడిశా రాష్ట్రంలో నాలుగు నెలల శిక్షణను పూర్తి చేసుకుని స్వగ్రామానికి చేరుకోగా అదే గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు ఈదునూరి కుమార్, కోడిపల్లి సతీష్, పూరేళ్ళ కుమార్, మిడిదొడ్డి మధు, కత్తి సురేష్ లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు అభినవ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



# ప్రాధాన్యత క్రమంలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నాం

## -గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు సీతారామయ్య, రాజ్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో గుర్తింపు సంఘం ఎఐటియుసిని విమర్శించడమే కొన్ని యూనియన్‌లు పనిగా పెట్టుకున్నాయని, ఎఐటియుసిని విమర్శించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని, దానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా పైరవీలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు అన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో యాజమాన్యం దృష్టికి తీసికెళ్ళి స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని, అందులో కొన్నింటిపై సర్క్యులర్‌లు జారీ చేశారని, కొన్ని కమిటీలు వేసి పరిష్కారం చేస్తామని చెప్పారని, ఇంకా కొన్ని ముఖ్యమైన సమస్యలు స్వంత ఇంటి పథకం, మారుపేర్లు, ఆదాయపు పన్ను, సింగరేణిలో కొత్త గనులు రావడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని వారు తెలిపారు. అదేవిధంగా లాభాల్లో వాటా 35 శాతం ఇవ్వాలని యాజమాన్యంకు లేఖ రాయడం జరిగిందని, దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని వారు తెలిపారు. గత పన్నెండు సంవత్సరాల పాటు టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా ఉంటే, కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం జరిపే స్ట్రక్చర్ సమావేశాలు జరుపకుంటే ఏరోజు కూడా విమర్శలు చేయని కొన్ని కార్మిక సంఘాలు ఎఐటియుసిపై అనవసరపు విమర్శలు చేయడం పని పెట్టుకున్నాయని వారు పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం పని చేస్తున్న ఎఐటియుసి విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, నాయకులు సయ్యద్ సోహెల్, తాల్లపెల్లి మల్లయ్య, ప్రీతం, పర్లపెల్లి రామస్వామి, బుర్ర భాస్కర్, సిరిసిల్ల మల్లేష్, ఆర్.రాజేశ్వరరావు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# పెద్దపల్లి వార్త




## పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్, కిషన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులుగా చొల్లేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పులిపాక కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిఆర్‌టియు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాతూరి రాజిరెడ్డి, పరిశీలకులు రాజేశ్వరయ్య చారి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా చొల్లేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పులిపాక కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. అనంతరం సమావేశం నిర్వహించి డిఎస్‌సి 2003 ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని తీర్మానించారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు పలువురు సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జాడి మహేష్, నర్సింగరావు, గోపాల్, దేవేందర్, ప్రభాకర్, సంజీవ రెడ్డి, జయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి నిరసన

### -స్థానిక సమస్యలపై ఒత్తిడి తేవాలని తహశీల్దార్‌కు వినతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అంతర్గాం తహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తహశీల్దార్‌కు బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి వినతి అందజేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇప్పటికీ అమలు కాలేదని, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్థానిక ప్రజల డిమాండ్ మేరకు గోలివాడ మీదుగా గోదావరి వంతెన నిర్మాణం త్వరితగతిన చేపట్టాలన్నారు. ఎల్లంపల్లి నిర్వాసితులు ఎన్నో సంవత్సరాలుగా నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ప్రభుత్వం వెంటనే తగిన నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, వారికి సకాలంలో యూరియా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఎఫ్‌సిఐ బాధితులకు గెలిచిన వెంటనే నెలరోజుల్లోగా వారికి డబ్బులు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని గాలికి వదిలేసి ఇప్పటి వరకు వారి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఎఫ్‌సిఐ బాధితులకు త్వరగా న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బిజెపి అంతర్గాం మండల అధ్యక్షులు బొడకుంటి సుభాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేర్గు నరేష్, ఊరగొండ అపర్ణ, నాయకులు కుడుముల సంజీవ్, సిలువేరు అంజి, సంతోష్, గంగరాజు, శనివారం నాగరాజు, సుధమల్ల రమేష్, మాదరబోయిన రాకేష్, ఆలకుంట మహేష్, కందుల సంతోష్, కొల్లూరి లక్ష్మణ్, ఆలకుంట మల్లేష్, బాలసాని సత్యం గౌడ్, ఆవుల విజయ్ పాల్, తమ్మనవేణి మల్లేష్ యాదవ్, లాగెశెట్టి తిరుపతి, బొబ్బిలి రాము, సత్యం గౌడ్, మీడివెల్లి అంజి, మీడివెల్లి ప్రసాద్, మీడివెల్లి శ్రీకాంత్, నండి సాయి, సత్తయ్య, రంగా సాయి, ఆకు తోట సురేష్, ఆకుల హరీష్, సామల అభి, మెండే అనిల్, మాడ ప్రభాకర్ రెడ్డి, మాదాసు ఉదయ్, దొరిశెట్టి కుమార్, తీగుట్ల నవీన్, బోడకుంట మల్లేష్, కుమార్, శ్రీకాంత్, పసుల రాజశేఖర్, బూడిద హర్ష, సిలారపు కళ్యాణ్ శాఖపురం కుమార్, గంగారాం, గొర్రె శ్రీను, జక్కుల పద్మ, కందుల పుష్పలత తదితరులున్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### -అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కాకతీయ విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ రామగుండం జడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో ఇటీవల జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ జోనల్ లెవల్ అండర్ 17 బాలుర కబడ్డీ, ఖోఖో పోటీల్లో గోదావరిఖనికి చెందిన కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించారు. అండర్ 17 విభాగం కబడ్డీ పోటీల్లో సిహెచ్.ప్రణీత్, అబ్దుల్ కరీం, అండర్ 17 బాలుర విభాగం ఖోఖో పోటీల్లో డి.రామ్ చరణ్, కిజర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఆకుల శ్రీనివాస్ సోమవారం కళాశాల ఆవరణలో అభినందించారు. ఈ నెల 8 నుండి నుండి జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇ.ఉపేందర్, పిఈటి బోయిని తిరుపతి, అధ్యాపక బృందం, విద్యార్థులున్నారు.

## అంతర్విభాగాల వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ 1 ఆధ్వర్యంలో అంతర్విభాగాల వార్షిక క్రీడా పోటీల ప్రారంభోత్సవం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. మొదటి రోజు బాస్కెట్ బాల్ పోటీలలో జిడికే 11 గ్రూప్ మొదటి స్థానం, 2వ స్థానంలో జిడికె 1 గ్రూప్ నిలిచింది. ఎంపికైన వారు నియర్ 2బై స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఉద్యోగులు తమ ప్రతిభను ప్రదర్శించుటకు, ఉద్యోగుల మానసికోల్లాసానికి, ఆత్మ స్థైర్యం పెంపొందించేందుకు ఈ క్రీడా పోటీలు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సీనియర్ పిఓ, గౌరవ కార్యదర్శి హనుమంత రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సామల సత్యనారాయణ, జనరల్ కెప్టెన్ జాన్ కెనడి, రిఫరీ రఫీక్ తదితరులున్నారు.

## అక్రమ అరెస్టులు ఆపాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ప్రభుత్వం లాగానే బెదిరింపు రాజకీయాలకు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్ కి గుణపాఠం తప్పదని పెద్దపల్లి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గూడపు జనార్ధన్ రెడ్డి అన్నారు ఆదివారంఅర్ధరాత్రి బిజెపి నాయకులను అరెస్టు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులతో అక్రమ అరెస్టులతో అధికారాన్ని చలాయించాలని చూడడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయిన వారిలో చల్ల చంద్రమోళి శంకరాచారి రామగిరి మహేందర్ ఏదునూరి వెంకటేశ్వర్లు జంగా కిరణ్ రెడ్డి కూస రాజు మంద రాంరెడ్డి మామిడి హరి తదితరులు ఉన్నారు.

## అన్నప్రసాద వితరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా లక్ష్మీ నగర్ మిత్రమండలి ఆధ్వర్యంలో గోదావరిఖని లక్ష్మీనగర్ కా సర్కార్ గణపతి మండపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దాత బాలాజీ స్వీట్ హౌస్ వారి సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ మిత్ర మండలి సభ్యులు, బాలాజీ స్వీట్‌హౌస్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# యూరియా కోసం అన్నదాతల పాట్లు

**సరిపడ యూరియా పంపిణీ చేయని అధికారులు**

**నాలుగు ఎకరాలకు ఒక బస్తా పంపిణీ**

**గంటల తరబడి క్యూ లైన్ లో వృద్ధులు మహిళలు**






**చొప్పదండి ప్రభాతవార్త,** అహర్నిశలు శ్రమించే అన్నదాతకు యూరియా తిప్పలు తప్పడం లేదు గంటల తరబడి లైన్లో నిల్చున్న యూరియా దొరుకుద్దని నమ్మకం లేదు అధికారులు సరిపడ యూరియా సరఫరా చెయ్యక పోవడంతో రైతులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పలువురు రైతులు యూరియా కోసం బారులు తీరారు కేవలం 1120 బస్తాలు మాత్రమే యూరియా రావడంతో రైతులందరికీ రావాలని ఉద్దేశంతో నాలుగు ఎకరాలకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేశారు క్యూ లైన్ లో పలువురు మహిళలు వృద్ధులు నిలుచొని ఇబ్బందులకు గురైనారు అలాగే అర్నకొండ సాగర సంఘానికి 300 బస్తాలు రావడంతో సంఘ పరిధిలో ఉన్న ఏడు గ్రామ ల ప్రజలు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు రుక్మాపూర్ సహకారసంఘంలో 200 బస్తాలు చాకుంట సహకార సంఘానికి 200 బస్తాలు భూపాలపట్నం సహకార సంఘానికి 170 బస్తాలు పంపిణీ అయ్యాయి రైతులకు సరిపడా యూరియా రాకపోవడంతో రైతులు ఇబ్బందు లకు గురి అవుతున్నారు అధికారులు తక్షణమే సరిపడ యూరియాను అందించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు వారం రోజుల్లో సరిపడా యూరియా అందిస్తాం సింగల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి రైతులకు వారం రోజుల్లో సరిపడా యూరియాను తెప్పిస్తామని సింగల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి తెలిపారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పొలాలు పొట్టదశకు వచ్చాయని పత్తి పంట కూడా అవసరమని రామగుండం ఫ్యాక్టరీ బంద్ కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇఫ్కో కంపెనీ నాను యూరియా వైపు వెళ్లడంతో కాస్త ఇబ్బంది అవుతుందని తమ సహకార సంఘం ఇఫ్కో లో సభ్యత్వం ఉందని వారితో మాట్లాడి రైతులకు సరిపడా యూరియాను తప్పకుండా తెప్పిస్తామని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఆయన రైతులకు సూచించారు దానికి సంబంధించి ప్రణాళికని సిద్ధం చేశామని ఉన్నతాధికారులకు అందించి సరిపడా యూరియా తెప్పిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు

# చొప్పదండి వార్త

## తక్షణమే డ్రైనేజీ పనులు చేపట్టాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి పట్టణంలో పలుచోట్ల నిలిచిపోయిన డ్రైనేజీ పనులను తక్షణమే చేపట్టాలని పట్టణంలోని తొమ్మిదవ వార్డు ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఈ మేరకు పట్టణంలోని ప్రధాన రహదారి నుండి సిఎస్ఐ చర్చికి వెళ్లే దారిలో అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఆ చోట పనులు పూర్తి కాకపోవడంతో వర్షాలకు వరద నీరు తమ ఇండ్లలోకి వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వార్డు ప్రజలు ఫిర్యాదులు పేర్కొన్నారు ఆ వైపు ఉన్న 14 మంది నివాసులు ఫిర్యాదు చేశారు సెంట్రల్ లైటింగ్ కాంట్రాక్టర్ నిరక్ష్యమ్లు మున్సిపల్ అధికారుల అలసత్వం వల్ల పనులు చేపట్టడం లేదని వారు ఆరోపించారు ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించుకున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తో అధికారులు కుమ్మక్కయ్యారని ఆరోపించారు తక్షణమే ప్రధాన రహదారి నుండి సిఎస్ఐ చర్చికి వెళ్లే డ్రైనేజీని నిర్మించి వరదలు రాకుండా రక్షించాలని కోరారు గత వారం నుండి కురుస్తున్న వర్షాలకు తమ ఇండ్లలోకి భారీ స్థాయిలో మీరు వచ్చిందని వారు తెలిపారు

## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శరత్ మ్యాక్స్ విజన్ కరీంనగర్ సౌజన్యంతో కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ ఎక్సలెంట్ హై స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు ఇందులో 100 మందికి పరీక్షలు నిర్వహించగా 30 మందికి కళ్ళద్దాలు అవసరం అని తెలిపారు. మ్యాక్స్ విజన్ హాస్పిటల్ ఆప్తమాలజిస్ట్ అజయ్ కో ఆర్డినేటర్ నవీన్ పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యవర్గం కు ప్రోగ్రామ్ చైర్మన్ మామిడి రాజేష్ పవార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకరస్పాండెంట్లు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కున మల్ల దేవానంద్ క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, కార్యదర్శి సిరిపురం రాజు డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పెద్ది లక్ష్మి కాంతం,మహేశుని మల్లేశం సభ్యులు ఇప్పనపల్లి రాజేశం పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు


**రామడుగు ప్రభాతవార్త,**



మండల పరిధిలోని వెదిరే గ్రామానికి అనుబంధ గ్రామమైన కోనరావుపేట ఎస్సీ కాలనీలో పోలింగ్ బూతు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న రాజమల్లయ్య ఫిర్యాదు చేశారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదును అందజేశారు వెదిరేగ్రామానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలంటే వారు సుమారు రెండు కిలోమీటర్ల వరకు నడవవలసి వస్తుందని తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించి కొనరావుపేట లోని ఎస్సీ కాలనీలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరారు

## ఘనంగా కుంకుమ పూజ

**చొప్పదండి ప్రభాతవార్త,**



మండల పరిధిలోని గుమ్లా పూర్ గ్రామంలోని వినాయక మండపంలో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు వేద పండితులు బైరి కృష్ణమూర్తి బైరి శ్రీకర్ ఆచార్యులు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు రాక్ స్టార్ క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామాలయ అర్చకులు కూర్మాచలం రత్నాకర్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు


## వినాయక మండపాలలో ముందస్తు తనిఖీలు

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో పోలీసులు ముందస్తుగా తనిఖీలను నిర్వహించారు వినాయక మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు రాత్రి వేళలో తప్పకుండా మండపాల నిర్వాహకులు ఉండాలని సూచించారు పరిచయం లేని వ్యక్తులు అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ శాఖకు తప్పకుండా సమాచారం అందించాలని కోరారు నిమజ్జనం రోజు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హైదరాబాదులోని తాజ్ కృష్ణ హోటల్లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడుకున్నారు

## మండపాలలో కుంకుమ పూజలు అన్నప్రసాద వితరణలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టడంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న వినాయక మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా వినాయక మండపాలలో కుంకుమ పూజలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా పాత బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహించగా జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భాష్యం నవీన్ కుమార్ ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు అనంతరం అన్న ప్రసాద తీర్థ వితరణ చేశారు అన్ని మండపాలలో అన్న ప్రసాదాలను వితరణగా నిర్వాహకులు అందిస్తున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు

# ముప్పై ఏళ్ల నిరీక్షణకు మోక్షం లభించింది

ప్రభాతవార్త కొనరావుపేట:

మంగళ పల్లె గ్రామస్తుల చిరకాల వాంఛ నెరవేరవడమే కాకుండా 30 ఏళ్ల నిరీక్షణకు మోక్షం లభించింది అని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. కోనరావుపేట మండలం మంగళ పల్లె గ్రామానికి తార్ రోడ్ నిర్మాణం పూర్తి కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు గ్రామస్తులు క్షీరాభిషేకం చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మంగళ పల్లె గ్రామం వ్యవసాయ గ్రామమని ఈ గ్రామస్తులకు తారు రోడ్డు లేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ విషయం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు విన్నవించగా ఆయన స్పందించి తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా గ్రామ శాఖ అధ్యక్షుడు బాదినేని బాల్ రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్ అప్పల నాగభూషణం కాంగ్రెస్ నాయకులు గచ్చకాయల బాల్ రెడ్డి, బి శేఖర్ ఆవురం సురేష్ ఏ రవెల్లి విజయ్, గొట్టెరెక్మిణి, బొడ్డు రమేష్, సిద్దిరాజు భాస్కర్ ఉప్పుల మల్లేశం. గంగయ్య, శేఖర్, తోపాటు మహిళా సంఘం నాయకురాలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం

ప్రభాతవార్త కొనరావుపేట:



తెలంగాణ రైతాంగానికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వరద వర్షం కురిపించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సేవలు మరవలేనివని, ఆయన నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరమైన ఆరోపణలు చేసి రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటోందని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు సోమవారం మండల కేంద్రంలో కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా న మాట్లాడుతూ, "60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సాగునీటి కొరతతో రైతులు విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళాల్సి వచ్చిందని, అట్టి పరిస్థితుల నుంచి విముక్తి కలిగించడంలో కెసిఆర్ కృషి అపారమైంది" అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాలకు సాగునీరు అందిందని, రైతన్నల ముఖంలో నవ్వు చిగురించిందని, అలాంటి ప్రజాభిమానాన్ని భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యువజన సంఘం నాయకులు శివతేజ రావుబిఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి కేందగంగాధర్.ప్రతాపరెడ్డి బొజ్జ మల్లేశంఅరెమహేందర్.మాందాల శ్రీనివాస్. జీవన్ గౌడ్ కదిరి శ్రీనివాస్ వంగపల్లి శ్రీనివాస్.ప్రవీణ్. రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి జడ్పీ మాజీ చైర్ పర్సన్ పూజలు

చందుర్తి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి జెడ్పి మాజీ చైర్ పర్సన్ తులా ఉమా సోమవారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఉమ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలన్నారు,అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సర్పంచి దుమ్ము అంజయ్య నాయకులు బత్తుల కమలాకర్, మొగిలి రవి, కుమ్మరి మల్లయ్య, లక్కర్సు రాజేశం నిర్వాహకులు వేణు, మహేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు ఓదయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల పాత్రికేయుడు డి. ఓదయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాత్రికేయుడు ఓదయ్య ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, పిండి సందీప్, శ్యాంసన్, వెంకటస్వామి, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

చందుర్తి,సెప్టెంబర్01: ప్రభాతవార్త:



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సోమవారం చందుర్తి తాహ సిల్దార్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సిపిఎస్ వద్దు.... ఓపిఎస్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి మాట్లాడుతూ సెప్టెంబర్ 1 తేదీ 2014 నుంచి సీపీఎస్ పెన్షన్ విధానంలోకి వచ్చిన సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేపట్టమని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా సిపిఎస్ రద్దు చేసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐలు. మహేందర్, శ్రీనివాస్,ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## నానో యూరియా తోనే రైతులకు మేలు

మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి


మానకొండూర్, ప్రభాతవార్త :



500 ఎం ఎల్ నానో యూరియా బాటిల్ ఒక 40 కిలోల యూరియా బస్తా కి సమానమని, నానో యూరియాతో రైతులకు మేలు జరుగుతుందని మానకొండూరు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చెంజర్ల గ్రామంలోని ఓ ఫర్టిలైజర్ షాపులో గ్రోమోర్ కంపెనీ ఆధ్వర్యంలో డీలర్లు,వ్యవసాయ శాఖ అధికారులతో సిబ్బందికి, రైతులకు నానో యూరియా, నానో డిఏపీ వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. పురుగుమందులు,నానో డీఏపీ,నానో యూరియా,నానో జింక్ తో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలిపారు.నాటు వేసిన 30 రోజుల తర్వాత నానో యూరియాను రైతులు వాడుకోవచ్చని వీటిని డ్రోన్ల ద్వారా కాని చేతి పంపుల ద్వారా గాని పిచికారీ చేసుకోవచ్చన్నారు.ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువగానే ఉంటుందన్నారు.ఖర్చు కూడా చాలా వరకు ఆదా అవుతుందని,ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు నానో యూరియా వాడకంపై శ్రద్ధ చూపేలా అవగాహన పెంచాలన్నారు.అలాగే మానకొండూర్ మండలంలో ఇప్పటి వరకు సుమారుగా 600ఎకరాల పంటలకు నానో యూరియా,నానో డి.ఏ.పి. రైతులకు డెమో ద్వారా పిచికారీ చేసి అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా నానో యూరియా, నానో డీ. ఏ. పి వాడిన రైతులు కూడా వాటి పనితీరు పై సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రోమోర్ మార్కెటింగ్ అధికారి నరేష్ శర్మ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అగ్రనమిస్ట్ విష్ణు భాస్కర్,వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో పత్తి పంట ధ్వంసం.. రైతన్నకు తీవ్ర నష్టం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన దొడ్డ చంద్రయ్య అనే రైతుకు చెందిన పత్తి పంట కోతులు దాడి చేసి ధ్వంసం చేశాయి. గ్రామ శివారులో ఉన్న పత్తి చేనులో పంట కాసిన పత్తి కాయలను తెంపి తిని పడేస్తూ ధ్వంసం చేశాయి దీంతో 20 గుంటల పత్తి పంట ధ్వంసమై నష్టం అయింది . కోతుల బెడద నుండి పంటలను కాపాడాలని గ్రామ రైతులు ప్రభుత్వాన్ని కోరుకున్నారు.

## పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి కుమారుడు ప్రదీప్ అనారోగ్యంతో బాధ పడుతుండగా, యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు పరామర్శించారు. సోమవారం వారి ఇంటికి వెళ్లి ప్రదీప్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

## గౌతమీనగర్, మల్కాపూర్ పనులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామ గుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహిం చారు. గౌతమి నగర్ కంపోస్ట్ యార్డ్‌లో వేస్ట్ టూ ఆడిట్ నిర్వహించారు. క్లీన్లీ నెస్ టార్గెట్ యూనిట్‌గా గుర్తించిన మల్కాపూర్ చెరువు శిఖంలో గత కొన్నాళ్లుగా కుప్పలుగా నిలిచివున్న ఉన్న చెత్తను, తుప్పలను జెసిబి యంత్రం సహాయంతో తొలగించి చదును చేశారు. ఈ కార్యక్రమాలను నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా, సానిటరీ ఇన్స్పెక్టర్లు రంగు నాగ భూషణం, సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, వార్డు అధికారులు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వలేకనే అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారు

## -మాజీ ఎంపీపీ కొండా శంకర్

మంథని ప్రభాతవార్త:

అభివృద్ధి చూసి ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎంపీపీ కొండ శంకర్ బీఆర్ఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మాజీ మండల యువజన అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ లతో కలిసి మాజీ ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలియకుండా మాట్లాడుతున్నారని వారు పేర్కొన్నారు. నిజ నిజాలు తెలుసుకోకుండా వ్యక్తులపై ఆరోపణలు చేయడం సబబు కాదని వారు తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన ఏసీని వాడుకుంటే చూస్తూ ఊరుకోరని, అలాంటిది ప్రభుత్వ ఏసీని వాడుకున్నట్లు ఆరోపణలు చేయడం బిఆర్ఎస్ నాయకుల అవివేకానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. గతంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఒక్క ఏసి మాత్రమే వచ్చిందని, ఒక్క ఎసి ఇప్పటికీ ఎంపీపీ కార్యాలయంలో ఉపయోగంలో ఉందని, ఈ విషయం పైన అసత్యపు ఆరోపణలు చేయడం సమంజసం కాదని విలేకరుల సమక్షంలో ఆధారాలు చూపిస్తూ వారు వివరించారు. నిజ నిజాల పైన చర్చకు సిద్ధమని వారు సవాల్ విసిరారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి మెప్పు పొందెందుకు ప్రయత్నం చేయకుండా, నోరు అదుపులో




పెట్టుకుని మాట్లాడడం నేర్చుకోవాలని వారు హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్ళిపోతున్నారని గత సంవత్సరం వరదల్లో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకోవాలని వారు సూచించారు. మంథని పాత పెట్రోల్ బంక్ వద్ద బి ఆర్ ఎస్ నాయకులు గణేష్ విగ్రహం పెట్టి యూరియా కోసం రాజకీయం చేశారని విగ్రహాన్ని రోడ్డుపైనే వదిలేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వివరించారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి రాజయ్య, బడికల లింగయ్య, ఊదరి లచ్చన్న, జాగిరి సదానందం, తోకల మల్లేష్, మంథని సమ్మయ్య, రంజిత్ కుమార్, రొడ్డ రాజేశ్వర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఉద్యోగ ఉపాధ్యాయ జెఏసి ఆధ్వర్యంలో నిరసన

మంథని -ప్రభాతవార్త:



ఉపాధ్యాయ ఉద్యోగ జేఏసీ పిలుపు మేరకు మంగళవారం పెన్షన్ విద్రోహదినాన్ని పురస్కరించుకొని భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తాము నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మినిస్టీ రియల్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రంగు రవి ,ఎంపీవో సంఘం అధ్యకులు వెన్నపు రెడ్డి అనిల్ రెడ్డి ,ఎంపీడీఓ శశి కల, పంచాయితీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది , సూపర్ డెంట్ సురేష్ ,నాగరాజు , ప్రసాద్ ఆకాశ్, పోచం సంతోష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు టియుసిఐ ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు టియుసిఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా గోదావరిఖని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఇప్పటికీ కనీస వేతనాలకు నోచుకోవడం లేదన్నారు. ఇచ్చినట్టే ఇచ్చి బ్యాంకుల్లో వేసి తిరిగి లాక్కుంటున్న పరిస్థితి గోదావరిఖని డిపోలో కొనసాగుతుందన్నారు. అనేకసార్లు అధికారులకు విన్నవించుకుంటున్నప్పటికీ వీరి సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా రోజురోజుకు వేధింపులు తీవ్రతరం అవుతున్నాయన్నారు. డిపోలో అన్ని స్థాయిలలో కార్మికులపై ఒత్తిడి, పని భారాన్ని పెంచుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. బస్సులకు తగ్గట్టుగా మనుషుల సంఖ్య లేకపోవడంతో వీరిపై అధిక పని భారం కూడా పడుతుందని తెలిపారు. పిఎఫ్ కూడా సక్రమంగా కట్టిన దాఖలాలు కూడా లేవన్నారు. నెల పని చేస్తే 1500 రూపాయల ఇన్సెంటివ్ ఇవ్వాల్సి ఉండగా ఏడాదిన్నరగా ఇన్సెంటివ్ చెల్లించకుండా వీరిని ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు కూడా కాంట్రాక్టర్ తో కలిసి కుట్రలు చేయడం ఇక్కడి డిపో అధికారులకే చెల్లిందన్నారు. సమస్యను పరిష్కరించకపోతే సమ్మెను జిల్లా వ్యాప్తంగా అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలకు విస్తరిస్తామని హెచ్చరించారు. సమస్య తీవ్రతరం కాకముందే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని. మొండి వైఖరి అవలంబిస్తున్న కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, కార్మికులు శివ, లక్ష్మి ఖ్మ, కాంతమ్మ, రమేష్ తదితరులున్నారు.

## స్వాతంత్ర సమర యోధుడు రాంపల్లి కిష్టయ్య మృతి

మంథని-ప్రభాతవార్త:



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,రిటైర్డ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ రాంపల్లి కిష్ట య్య(98) సోమ వారం రాత్రి వృద్ధా ప్యం కార ణంగా హైదరాబా దులోని తన నివా సంలో మృతి చెదారు, కాగా సోమవారం మంథని పట్టణంలోని ఆయన స్వగృహానికి రాంపల్లి కిష్టయ్య పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుక వచ్చారు . ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా ఆర్ డి ఓ సురేష్ తాసిల్దార్ కుమారస్వామి కిష్టయ్య భౌతిక కాయంపై జాతీయ జెండాను ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశి భూషణ్ గారి ఆకుల కిరణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు స్థానిక గోదావరి తీరంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## పీజీ కళాశాలలో ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 7 రోజుల ప్రత్యేక శిబిరం సోమవారం యూనివర్సిటీ పిజి కళాశాలలో జరిగింది. ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు అందరూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవాలన్నారు. సమాజంలోని చెడును పారద్రోలాలని, యువత దేశాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన సింగరేణి పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువత సామాజిక మాధ్యమాలకు బానిసలు కాకూడదని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీకి చెందిన విక్టర్, జార్జ్, నాయకులు పెద్దెల్లి ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యాట ప్రసాద్, సాంబ శివ రావు, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్, దామెర కొండ శంకర్ తదితరులున్నారు.

## ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

### -కొప్పుల మహేష్ బీజేపీ మండల అధ్యక్షులు

జూలపల్లి,ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పుల మహేష్ అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం తహసీల్దార్ కార్యా లయం ముందు బైటాయించి నిరసన చేపట్టి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి సన్న వడ్లకు 500/రూ. బోనస్,కౌలు రైతులకు 15000/రూ. రైతు కూలీలకు 12000/ రూ. ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులను విస్మరించిందన్నారు.ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరేలా తీర్మానం చేయాలన్నారు.లేని పక్షంలో రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ నిరాహార దీక్ష చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ సంపత్,ఉపాధ్యక్షులు పొన్నం వెంకటేష్,ఎక్కాకుల రమేష్,కార్యదర్శి కొమ్ము మహేందర్,సీనియర్ నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి,కంకణాల జ్యోతి బాస్,బుసారపు రవీందర్ గౌడ్,సంకెళ్ళ నర్సయ్య,దాడి రవి,ఎర్రోళ్ల రాములు,ఒగ్గు మల్లేశం,మల్లెత్తుల అంజి యాదవ్,తీగల అశోక్,గన్ను వెంకట్ రెడ్డి,బూత్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్,బుస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1లో 114శాతం బొగ్గు ఉత్పత్తి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1లో ఆగస్టు నెలలో 2,93,500 టన్నులకు గాను 3,33,515 టన్నులతో 114శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు ముగింపు నాటికి వార్షికంగా 18,07,800 టన్నుల ఉత్పత్తి లక్ష్యంకు గాను 15,94,014 టన్నులతో 88 శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో ఇప్పటి వరకు 1912 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అవగా, 1648 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించడం జరిగిందని, అదే విధంగా 144 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగిందని తెలిపారు. 14 మందికి ఎంఎంసి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఆర్జీ1 ఏరియాలో మొత్తం 1806 మందికి లబ్ది చేకూరటం జరిగిందని పేర్కొన్నారు. సిపిఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 6266 మందికి మెడికల్ కార్డులను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిందని తెలిపారు. వాటిలో 5769 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సమిష్టి కృషితో ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని నామాపూర్ గ్రామంలో సోమ వారం పార్టీ జెండా ఎగరవేసి నాయకులు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉసిక గంగరాజం, నాయకులు ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, కోరుకంటి రాజేశ్వర రావు, ఉప్పులంచ లక్ష్మణ్, ,తీర్మాని నరసింహారెడ్డి,



, రాచకొండ ఆనంద్, మడిగల తిరుపతి, కాసెట్టి వీరేశం,నాగుల రాజశేఖర్ గౌడ్, పలుమారు విజయ్ యాదవ్, భోగ లక్ష్మీనారాయణ, చిర్రా రమణాకర్, పెద్ది సంతోష్, ఉయ్యాల సత్తయ్య, లక్ష్మారెడ్డి, నవీన్ కుమార్, లింగయ్య, రాజయ్య, కటకం దేవయ్య, ఉసికె మల్లయ్య, పాలోజీ గంగాచారి, తిరుమలేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భాగవత సప్తాహ కార్యక్రమం ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త:

స్థానిక శారద మహిళా మండలి ఆధ్వర్యంలో ధర్మపురి క్షేత్రం లోని శ్రీ



రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో గల వేదికపై సోమవారం బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మచే భాగవత సప్తహ కార్యక్రమాన్ని వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు, శారద మహిళా మండలి సభ్యులు ఉదయం వేళలో మహేశ్వర శర్మను మంగళ వాయిద్యాలతో ఆహ్వానిస్తూ దేవస్థానానికి తీసుకువచ్చారు. అనంతరం భాగవత గ్రంథానికి పూజ చేసి ప్రవచన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.వారం రోజులపాటు ఇట్టి కార్యక్రమం కొనసాగుతుందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ఈవో శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం అధికారులు,పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో దీపోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

వినాయక నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.సోమవారం రోజున మండల కేంద్రం తో పాటు మండలం



లోని పలు వినాయక మండపాల వద్ద వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలో యువ సభర్తతి యూత్ ఆధ్వర్యంలో 108 భోగాలతో గణపతి దేవుని కి నైవేద్యం, వైశ్య భవనంలో శివలింగం,స్వస్తిక్, ఓం ఆకారం లో దీపాలు ఏర్పాటు చేసి దీపోత్సవం నిర్వహించారు. రాఘవపట్నం లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయం వద్ద వినాయకుడిని నెలకొల్పగా ఐదు రోజుల పూజల అనంతరం సోమవారం డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలతో ఊరేంపుగా తీసుకెళ్లి గ్రామ చెరువులో ఘనంగా నిమర్జన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ ఉపాధ్యక్షులు లు బుర్ర శంకరయ్య, మాజీ అధ్యక్షులు వెంకటయ్య, గంగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలపై తనిఖీలు

### -నిబంధనలు ఉల్లంఘించిన స్టాక్‌పై రూ.7.19 లక్షల అమ్మకాల నిలుపుదల

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, హిమ్మత్ రావు పేట, పూడూరు ప్రాంతాల్లో సోమవారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి పి.జ్యోతి ఫెర్టిలైజర్ దుకాణాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా స్టాక్ నిల్వలు, రిజిస్టర్లు, అమ్మకాల విధానాలను పరిశీలించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల విక్రయం పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కొన్ని షాపుల్లో నియమాలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన ఎరువులు గుర్తించి సుమారు రూ.7,19,500 విలువైన స్టాక్‌పై అమ్మకాల నిలుపుదల ఉత్తర్వులు జారీ చేశారు. ఇది రైతులకు సరైన పద్ధతిలో ఎరువులు అందేలా, అలాగే అవినీతి రహితంగా విక్రయించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఇకపై డీలర్లు ఎరువులు ఇస్తున్నప్పుడు వేరే ఇతర ఉత్పత్తులను బలవంతం చేసి కొనమని ఒత్తిడి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రధాన రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలి : జెడ్పిసిఓ.నరేందర్

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె నరేందర్ సోమవారం మండలం లోని ప్రధాన రహదారులను సందర్శించి ప్రధాన రహదారులకు ఇరువైపులా ఒక మీటర్ కు పెద్దమొక్కలు నాటాలని సూచించారు నాటిన పెద్ద మొక్కకు సపోర్టు గా ఉత కర్రను సపోర్టుగా పెట్టాలి చుట్టు సాసర్ లా చేసి చుట్టు ముల్ల కంచె ఏర్పాటు చేయాలని తెలిపినారు అలాగే కొలనూరు నుండి కొత్తపల్లి వరకు నూతనముగా నిర్మించిన రోడ్డుకు అలాగే కనగర్తి నుండి మడక రోడ్డునకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ క్రింద నాటిన మొక్కలను పరిశీలించారుఈ కార్యక్రమములో ఎంపీడీవో.జి తిరుపతి, ఎంపీ ఓ.యండి షబ్బీర్ పాషా, ఈసి.బి శ్వేత, టిఏ. ఎన్ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి,కె శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## నేడు ఫొటో స్టూడియోల బంద్

### -ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా పోగుల విజయ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నేడు ఫొటో స్టూడియోల బంద్ పాటించనున్నట్లు ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా పోగుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎండి.ఇర్ఫాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫొటో స్టూడియోలు, కలర్ ల్యాబ్‌లు, ఫొటో ఫ్రేమ్స్ షాపులు, ఫొటో ప్రింటింగ్ అనుబంధ రంగాల సంస్థలు బంద్‌లో పాల్గొంటాయని తెలిపారు. పెరిగిన ముడి సరుకులు, ఫొటో స్టూడియోల నిర్వహణ భారం పెరిగినందున నూతన రేట్ల అమలు కొరకు జిల్లా వ్యాప్తంగా ఒక రోజు ఫొటో స్టూడియోల బంద్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఫొటోగ్రాఫర్లందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని, ప్రజలు బంద్‌కు సహకరించాలని కోరారు.





# ధర్మపురి వార్త

## మండలంలోని రైతులు పంటల నమోదు చేసుకోండి

### -మండల వ్యవసాయ అధికారి కె.మహేష్

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని రైతులకు ప్రభుత్వం నుండి పంట నమోదు కార్యక్రమం ప్రారంభించబడినదని, దానిలో భాగంగా మండలంలోని రైతులందరూ తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ యొక్క పంటను నమోదు చేయించుకోవాల్సిందిగా ఎండపల్లి మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా ఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంటల నమోదు చేయడం జరుగుతుందని.. వరి, పెసర, పత్తి మొదలగు పంటలను విక్రయించేటప్పుడు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసినందున అలాగే పంటల నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున, రైతులందరూ కూడా పంటల నమోదును తప్పనిసరిగా చేయించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ ,కోరారు.

## పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గ్రామాలలో పారిశుధ్య పనులు మొదలుకుని అన్నిరకాల అభివృద్ధి కార్యక్ర మాల్లో కీలకంగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల కు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సి ఐ టి యు గొల్లపల్లి మండల అధ్యక్షులు జంగిలి ఎల్లయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ సూపరిండెంట్ రవీందర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని 51 జీవోకు ముందున్న వారి పేర్లను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు.పంచాయతీ కార్మికులకు ఇచ్చిన అన్నిర కాల హామీలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అవే విషయాలను తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధి కారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద, సహజ మరణ భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాలోతు రాజు నాయక్,ఉపాధ్యక్షులు ముప్పిడి తిరుపతి,శాతల్ల మహేష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి

### -నల్లబ్యాడ్జీలతో మండల ప్రజా పరిషత్ ఉద్యోగుల నిరసన

ముత్తారం, ప్రభాతవార్త:



పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే పాత పెన్షన్ అమలుపై జీవో విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో ఎంపిడిఓ సురేష్, ఎంపిఓ భాస్కర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది అంజయ్య, కోటేశం, పంచాయతీ కార్యదర్శులున్నారు.

# నేరాల నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర కీలకం

## -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





నేరాల నియంత్రణలో,కేసుల ఛేదనలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిఘా నేత్రాలు కీలక పాత్ర పోషిస్తాయని,నిఘా నేత్రాలతో నేరాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మెట్ పల్లి పట్టణంలో ప్రధాన రహదారుల మధ్య ఏర్పాటు చేసిన 70 అత్యాధునిక సీసీ కెమెరాలను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ సోమవారం ప్రారంభించారు.ఈసందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో నిఘా నేత్రాలు అమూల్యమైన సాధనాలు అని,ప్రతి వీధి,ప్రతి వాణిజ్య కేంద్రం,ప్రతి ముఖ్య కూడలిలలో సీసీ కెమెరాల కనిపిస్తే,నేరాలు అరికట్టే అవకాశం పోలీసులకు లభిస్తుందని అన్నారు.ప్రస్తుతం పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాల గుర్తింపు,నిందితుల అరెస్టు,ట్రాఫిక్ నియంత్రణలో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు.ప్రజలు ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని అన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ యొక్క సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖ వారికి సహకరించి త్వరితగతిన ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన స్థానిక వ్యాపారులు,పాటశాల యజమానులను జిల్లా ఎస్పీ అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమని,ఇదే స్పూర్తితో మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించినప్పుడు వెంటనే 100 నెంబర్ కి,స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ రాములు, మెట్ పల్లి,కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్,సురేష్ బాబు,మెటుపల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఎస్.ఐ లు కిరణ్ కుమార్, అనిల్,రాజు,సిబ్బంది,పలువురు పాటశాలల యజమానులు, వ్యాపారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తరలింపుకు అవసరమైన అనుమతులు పొందాలి

## -రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

## -రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సమీక్ష

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:

జిల్లా లో రైల్వే లైన్ నిర్మాణానికి మట్టి తరలింపు అవసరమైన అనుమతులు పకడ్బందీగా పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రైల్వే లైన్ నిర్మాణం కోసం తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం చంద్రవాగు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి కేటాయింపు చేయగా ఇప్పటి వరకు 90 వేల 672 క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగిందని అన్నారు. సిరిసిల్ల లో రైల్వే స్టేషన్ నిర్మాణం, రైల్వే లైన్ నిర్మాణం కోసం సమీపంలో గల పాయింట్ నుంచి అవసరమైన మట్టి తరలింపు కేటాయింపు చేయాలని, దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని



కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మట్టి తరలింపు కు తగిన విధంగా సినరేజి చార్జిలు వసూలు చేయాలని అన్నారు. నిర్దేశిత కేటాయింపుల మేరకు మాత్రమే మట్టి తరలింపు జరగాలని, అదనంగా మట్టి తరలించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారి మూర్తి కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సప్తగిరి కాలనీ ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలి

## -కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.అద్దె భవనాల్లో



నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి పాఠశాలలను ఖాళీగా ఉన్న స్థానిక ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఖాళీగా ఉన్న సప్తగిరి కాలనీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని ఆధునీకరించారు. ఈ భవనంలో సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించనున్నారు. సోమవారం కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ ఈ భవనాన్ని పరిశీలించారు. ఆధునీకీకరణ పూర్తి పనులు పూర్తయినందున వెంటనే అద్దె భవనంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ భవనంలోకి మార్చాలని ఆదేశించారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, శుక్రవారం సభ నిర్వహించాలని సూచించారు.

# నానో యూరియాను రైతులు పెద్ద ఎత్తున వినియోగించాలి

## -యూరియా కంపెనీ ప్రజలతో మాట్లాడి ధర తగ్గింపు

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రస్తుతం యూరియా కోరుతూ ఉన్న నేపథ్యంలో వానాకాలం సీజన్‌లో రైతులు నానో యూరియా ను పెద్ద ఎత్తున వినియోగించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలిలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సౌకర్యార్థంగా ఉండేందుకు యూరియా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ధర రూ.250 ఉన్న యూరియాను రూ.150 రూపాయలకే ఇప్పించేలా (సుమారు 75 రూపాయలు తగ్గింపు) చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో ప్రభుత్వము యూరియా బస్తాలు అధికంగా సరఫరా చేసినప్పటికీ కొంత మంది రైతులు ముందస్తు కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం వల యూరియా కొరత ఏర్పడుతుందని అన్నారు. రైతులు డిఏపి పొటాష్ ఎరువులు వాడకుండా యూరియా నే విపరీతంగా వాడుతున్నారని, దీని వలన పంట, నేల మరియు వాతావరణము ఏర్పడుతుందని, యూరియా బస్తాలు వేసేటప్పుడు పొలం బురద పదను ఉండాలని, కాని అందరు అందరి రైతులు పొలంలో నీరు ఉన్నప్పుడే యూరియా చళ్ళుతున్నారని, ఇలా చల్లడం వలన, మొక్కకు నత్రజని పోషకం అందక పోవడం తో ఇక రైతు విపరీతమైన డోస్ పెంచి వాడుతున్నారని కలెక్టర్ తెలిపారు. వరిలో ఒక ఎకరానికి నాలుగు నుంచి ఐదు బస్తాలు వాడుతున్నారని, ఇది చాలా ప్రమాదకరమైన విషయమని అన్నారు. యూరియాను అందరూ అధిక మొత్తంలో వాడడం ముందస్తుగా కొనుగోలు చేసు కోవడం వల్ల కృత్రిమ ఏర్పడి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యూరియా కొరత సమస్య పరిష్కారానికి ఉత్తమమైన మార్గమే నానో యూరియా(ద్రావ రూపంలో ఉంటుంది) వాడకమని, దీన్ని పంట పై బాగా ఆకులు తడిసెటట్లుగా పిచికారి చేస్తే సరిపోతుందని, చేతి పంపు /పవర్ స్ప్రేయర్ తో గాని డ్రోన్ తో గాని పిచ్చికారి చేసుకోవచ్చు మెల్లగా ఎక్కువ రోజులు పని చేసి అధిక దిగుబడులు ఇస్తుందని అన్నారు. వరిలో రెండో డోసు, మూడో డోసు కొరకు ఈ నానో యూరియా వాడి మంచి ఫలితాలు పొందవచ్చని, జిల్లాలో ప్రభుత్వ చోరువతో ఇట్టి నానో యూరియాం 500ఎంఎల్ బాటిల్లు 150 రూపాయలకే లభిస్తుందని, కావున ఇఫ్కో నానో యూరియా వాడి అధిక దిగబడులు పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓ దినపత్రిక నుండి ముత్తారం మండలానికి అక్రిడిటేషన్ కార్డు పొందిన కే.మల్లేష్ యాదవ్ ప్రస్తుతం మరో దినపత్రికకు పనిచేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. ఆగస్టు 26న సదరు జర్నలిస్టు విజయ క్రాంతి దినపత్రికలో రాసిన ఖమ్మంపల్లి టూ హైదరాబాద్ అక్రమ మట్టి రవాణా, కోట్లు సంపాదిస్తున్న స్థానిక నాయకులు అనే వార్తపై రిపోర్టు తెప్పించుకోవడం జరిగిందని అన్నారు. దినపత్రికలో ప్రచురితమైన వార్త పూర్తి అవాస్తవమన్నారు. ఖమ్మంపల్లిలో ప్రభుత్వ భూములలో 650 సిబిఎం మట్టి ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక రిపేర్ల కోసం అనుమతితో తరలించడం జరిగిందని, ఎక్కడ కూడా అక్రమ మట్టి రవాణా జరగలేదని, సంబంధిత జర్నలిస్టు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదులు అధిక సంఖ్యలో అందించారని కలెక్టర్ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆదేశానుసారం సోమవారం పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో చందు, మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ఎండ, వాన, చలి అని లేకుండా నిరంతరం మున్సిపల్ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వారు పారిశుద్ధ్య కార్మికులు అని, వారికి ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, వారి ఆరోగ్య రీత్యా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి, టిబి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బిపి, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని అన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రత్యేకత గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ, వైద్యులు చందన, ఫార్మసిస్టు, మహముత పటేల్, సంధ్య రాణి, యూనిస్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్లు పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, సూపర్ వైజర్లు అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది రామకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా కుంకుమ పూజ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

గణపతి నవరాత్రుల సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ధనాల



కొండయ్య కాంప్లెక్స్ లో వరసిద్ధి వినాయక వనిత సేవా సమితి ఆధ్వర్యంలో మండపంలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద మహిళలు సోమవారం కుంకుమ పూజలు నిర్వహించారు. వేదమంత్రాలతో స్వామివారికి అర్చనలు నిర్వహించగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. వర సిద్ధి వినాయక వనిత సేవాసమితి ప్రతినిధులు గర్రెపల్లి అరుణా దేవి, బి. మహాలక్ష్మి, ఎ. శ్రీలత, ఎం. సుగుణ, వై. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రెండుపడక గదుల లబ్ధిదారుల ఆవేదన..

**తరిగొప్పుల, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మించిన ఇండ్లపై లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో గ్రామసభ నిర్వహించి అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఆధ్వర్యంలోనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్దిదారుల ఎంపిక పూర్తయిందని, అయితే ఆ సమయంలో ఎమ్మెల్యే టికెట్ విషయంలో ఏర్పడిన గందరగోళం కారణంగా పట్టాల పంపిణీ వాయిదా పడిందని, ఈ మూడు సంవత్సరాల వ్యవధిలో పట్టాలకోసం చాలా ఇబ్బందికి గురయ్యామని, ఊరిలోకి ఎంతమంది ప్రజా ప్రతినిధులకు ఎన్ని విన్నపాలు తెలిపినా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని, ఈ సమస్యపై కలెక్టర్‌ను కలిసి తమ సమస్య వివరించగా, కలెక్టర్ ఆదేశాలప్రకారం రెవెన్యూ అధికారులు లబ్ధిదారులకు పట్టాల పంపిణీ నిర్వహించారని తెలిపారు.

## రెడ్డీస్ట్రీట్‌లో మహా అన్నప్రసాద వితరణ

**జనగామ కల్చరల్, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని రెడ్డివీధిలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ సమితి మండపంవద్ద సోమవారం మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం



ఘనంగా నిర్వహించారు. సోమవారం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సిహెచ్.మల్లారెడ్డి-భాగ్యలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో గణనాథుని ఆశీర్వచనాలు పొందిన అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా ప్రతీసంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎం.జమున, జె.సంధ్య, సిహెచ్.మంగ, సిహెచ్.తిరుమల, ఎల్.లక్ష్మీ, జి.జ్యోతి, వి.పుల్లమ్మ, ఎం.విజయ, రేణుక, ఎస్.భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లజెండాలతో బీఆర్ఎస్ నిరసన

**నర్మెట, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ అన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



ఆదేశానుసారంతో కాంగ్రెస్ కుట్రలకు నిరసనగా సోమవారం మండలకేంద్రంలో చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకు యూరియా అందించని కాంగ్రెస్ సర్కార్ బిఆర్ఎస్‌పై అసత్యపు ఆరోపణలు చేయడం అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌ను కించపరచడం తగదన్నారు. కార్యక్రమంలో మండలశాఖ మాజీ అధ్యక్షుడు నీరటి సుధాకర్, నాయకులు ముప్పిడి ప్రతాప్, సల్మాన్‌రెడ్డి, ఇట్టబోయిన రమేష్, బెడదం సుధాకర్, బానోత్ కృష్ణ, బండి లింగం, రాజు, పరుశురాములు, జయరాం, గట్టయ్య, సమ్మయ్య, మండల ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, ముక్కెర మహేందర్, ఎర్రబోయిన రాజు, ముఖ్యరస్వామి, పుట్టా కృష్ణంరాజు, సమ్మయ్య, పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నర్మెట, సెప్టెంబరు1 ప్రభాతవార్త :**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడంపై డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నర్మెట మండలకేంద్రంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి ఆదర్శవంతుడిగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, జిల్లా మండలనాయకులు ప్రజ్ఞాపురం శ్రీధర్, చెవుల పరశురాములు, వంగ భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, పండ్ల బాలనర్స్, అంజయ్య, కూకట్ల చంద్రమౌళి, బండిఅశోక్, బత్తుల కరుణాకర్, తిరుపతి, కొలిపాక స్వామి పాల్గొన్నారు.



## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా విజయ్ కుమార్

### బాధ్యతల స్వీకర బదిలీపై వెళ్తున్న పశు సంవర్ధక శాఖ అధికారికి సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా విజయ్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పని చేసిన బి.శంకర్ పదోన్నతిపై ఇటీవల మేడ్చల్ జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో విజయ్ భాస్కర్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన శంకర్‌ను, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయభాస్కర్‌ను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలారపు పర్వతాలు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, ధర్మారం మండల అధ్యక్షులు, జంగ మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు రాంపల్లి కిష్టయ్యకు ప్రభుత్వం పక్షాన శ్రద్ధాంజలి

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని ప్రభాతవార్త:**



నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన మంథని వాస్తవ్యులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,రిటైర్డ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ స్కూల్స్ రాంపల్లి కిష్టయ్య మృతి బాధాకర మని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాంపల్లి కిష్టయ్య నిజాం కాలంలో స్వాతంత్రం ఉద్యమాలలో పాల్గొంటూ స్వాతంత్ర సమరయోధుడుగా గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శ్రద్ధాంజలి ప్రకటిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వాతంత్ర సమరయోధులు రాంపల్లి కృష్ణయ్య భౌతిక కాయం పై జాతీయ జెండా కప్పి ప్రభుత్వ అధికారులు నివాళులర్పించారు.

## ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలి

### నల్లబ్యాడ్జీలతో అధ్యాపకుల నిరసన

**ముత్తారం, ప్రభాతవార్త:**

ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ అధ్యాపకులు డిమాండ్ చేశారు. ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం కారణంగా తాము నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జివిఎన్ రావు, ఎన్ఎస్ఎస్ జె.రాజేశం, ఎన్.లింగమూర్తి, ఎన్.పూర్ణ చందర్, ఐ.బన్సీలాల్, పి.జయ, ఎన్.జెరూష, ఇ.శ్రీనివాస్, ఎం.వెంకట కృష్ణ రెడ్డి, బి.రాజనర్సు, డి.అశోక్ తదితరులున్నారు.

